

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 7 | అక్టోబర్ | 2025 | పేజీలు : 23





# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు




నిఘా కట్టుదిట్టం

ఎన్నికల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తం

మద్యం, డబ్బు తరలింపు పై ఫోకస్

తహశీల్దార్ల ఆధ్వర్యంలో ఎలక్షన్ కోడ్ అమలు

ఎంపిడిఓల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 6, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కు ఎన్నికల సంఘం, అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది. ఉమ్మడి జిల్లాలో అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలను ముమ్మరం చేసింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాల యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్యశారద, రిజ్వాన్ బాషా షేక్ , జిల్లా మిగతా 2లో..



## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, జిల్లా అధికారులతో కలిసి సిపి సమీక్ష సమావేశం 3లో..

## బీఆర్ఎస్ పార్టీకి బాకీ అనే పదం ఎత్తే అర్హత లేదు

మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది బిఆర్ఎస్

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం చేసింది

రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది బీఆర్ఎస్

బీఆర్ఎస్ చేస్తుంది బాకీ కార్డ్ కాదు డోకా కార్డ్... కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే లు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు

2లో




2లో

## సోషల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ బాలికల పాఠశాల భవనానికి తాళం

14నెలలుగా రెంట్ ఇవ్వడంలేదని యజమాని ఆరోపణ

# బీఆర్ఎస్ పార్టీకి బాకీ అనే పదం ఎత్తే అర్హత లేదు

హనుమకొండ టౌన్, అక్టోబర్ 6 ,మేజర్ న్యూస్ సూర్య: మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ పార్టీకి  బాకీ అనే పదం ఎత్తే అర్హత లేదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు లు అన్నారు. సోమవారం హనుమకొండలోని డిసిసి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గార్లతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు ప్రచారం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందని మండిపడ్డారు. బీఆర్ ఎస్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పులు చేసింది మీరు కాదా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఆ అప్పులకు వడ్డీలు కడుతూనే  కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్సుదర్శన్ రెడ్డికి బీఆర్ఎస్ మద్దతు ఇవ్వకుండా బిజెపి కొమ్ము కాసిందని విమర్శించారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం చేసిందన్నారు. యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ లను నియమించకుండా విద్యార్థులకు అన్యాయం చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్నారు, ఇంటికో ఉద్యోగం ఇలా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని తెలిపారు. రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. 40 లక్షల మంది పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా బాకీ పడ్డది భారత రాష్ట్ర సమితి కాదా అని నిలదీశారు.  గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అక్రమాలను సరి చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ, సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో పాటు యువతకు 59 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఈ స్థాయిలో ప్రజా సంక్షేమానికి కృషి చేసిన రాష్ట్రం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేస్తుంది బాకీ కార్డ్ కాదు అని అది డోకా కార్డు అని విమర్శించారు. ఈ డోకా కార్డు ద్వారా ప్రజలకు ఆధారాలతో సహా నిజాలు తెలియజేస్తామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రానున్న రోజుల్లో అండగా నిలవాలని వారు కోరారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి..

అధికారులతో వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా  నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు,  సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించేలా అధికారులు అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. తహ శీల్దార్ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రవర్తనా నిమమావళి అమలు చేయాలని ఎన్నికల సంఘం కలెక్టర్లకు సూచించింది. గతంలో జరిగిన  ఎన్నికల్లో తహశీల్దార్లు ఎన్నికల కోడ్ ఖచ్చితంగా అమలు చేయడంతో  స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వారికి ఆ బాధ్యతలను అప్పగించారు. స్థానిక ఎన్నికల పూర్తి బాధ్యతలను ఆయా ఎంపిడిఓ , ఎంపిఓలకు అప్పగించింది. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి ఓట్ల  లెక్కింపు  వరకు ఎంపిడిఓలు, ఎంపివోల ఆధ్వర్యంలో  ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుంది. ఆయా మండలాలకు  ప్రత్యేక అధికారులుగా ఉన్న వారే  ఆర్వోలుగా కూడా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు వేసే అభ్యర్థులు ఆయా మండల కేంద్రాల్లో మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణ కు సంబంధించి  అధికారులు ముమ్మర ఏర్పాటు చేపడుతున్నారు.  ఉమ్మడి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు  ప్రిసైడింగ్ అధికారులను, పోలింగ్ అధికారులను, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను నియమించారు.

### నోటాకు చోటు....

ఈ సారి  స్థానిక సంస్థల  ఎన్నికల్లో  నోటాకు  ఎన్నికల సంఘం  చోటు కల్పించింది.  బ్యాలెట్ పద్ధతిలో  పోలింగ్  జరగనుంది. జెడ్పిటీసీ ఎన్నికలకు  తెలుపు రంగు,  ఎంపిటిసి ఎన్నికలకు  గులాబీ రంగు  బ్యాలెట్ పత్రాలను అందించనున్నారు.  పోటీ లో ఉన్న  జెడ్పి టీసీ, ఎంపిటిసి అభ్యర్థుల్లో  ఎవరికి ఓటు  వేసేందుకు  ఓటరు సిద్దంగా  లేని పక్షంలో నోటాను  ఎంచుకునే అవకాశం  ఉంది. సర్పంచ్ లకు పింక్ కలర్ , వార్డు సభ్యుడికి  తెలుపు రంగు  బ్యాలెట్  పత్రాన్ని  కేటాయించారు.

## సోషల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ బాలికల పాఠశాల భవనానికి తాళం




### 14నెలలుగా రెంట్ ఇవ్వడంలేదని యజమాని ఆరోపణ

ములుగు టౌన్, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కేంద్రంలోని అద్దెభవనంలో నిర్వహింపబడుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కాలేజీలకు తాళం పడింది. దసరా సెలవులు పూర్తయిన నేపథ్యంలో కళాశాల, పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులు తమ వస్తువులు, పుస్తకాలతో వస్తే తాళం వేసి ఉండటంతో వెనుదిరిగి వెళ్లారు. భవన యజమానికి సుమారు 14నెలలుగా కిరాయి ఇవ్వకపోవడంతో గేటుకు మరియు భవనానికి తాళం వేశాడు. దసరా సెలవులు ఈనెల 5తో ముగియగా పాఠశాల విద్యార్థులు సోమవారం రావడంతో భవనానికి తాళం వేసి ఉంది. దీంతో తల్లిదండ్రులు, విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. కాలేజీ విద్యార్థులకు ఈనెల 4నుంచి తరగతులు ప్రారంభం కాగా ఆ రోజు కాలేజీకి వచ్చిన విద్యార్థులకు సైతం ఇదే అనుభవం ఎదురైంది. సోమవారం విధులకు హాజరైన అధ్యాపకులు భవనం పక్కన కుర్చీలు వేసుకొని వేచిచూశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల భవనానికి తాళం ఉండటంతో తిరిగి వారి పిల్లలను తీసుకొని ఇళ్లకు వెళ్లారు. కాగా, తనకు రావాల్సిన డబ్బులు చెల్లించాలని భవన యజమాని సమ్మయ్య సంబంధిత శాఖ అధికారుల తీసుకెళ్లగా త్వరలోనే పరిష్కరిస్తామని, విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించొద్దని సూచించారు. నెలకు సుమారు రూ.2.60లక్షలు చెల్లించాల్సి ఉండగా 14నెలల అద్దె తమకు చెల్లించాలని యజమాని డిమాండ్ చేశారు. అయితే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ను కలిసిన భవన యజమాని సమ్మయ్య తనకు అద్దె చెల్లించడంలేదని ఫిర్యాదు చేశారు. స్పందించని కలెక్టర్ నాలుగు రోజుల్లో అద్దె చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో యజమాని వెంటనే తాళం తీశారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 6 మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, రిజ్వాన్ బాషా షేక్, డిసిపిలు, ఏసీపిలు, జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీసీపీలు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపిలతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. గత ఎన్నికల నిర్వహణలో అనుసరించిన విధానం, నమోదైన కేసులపై పరిశీలన చేయాలని అధికారులకు, ఏసీపిలకు కమిషనర్ సూచించారు. రూట్ లు, జోన్ల వారిగా మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టు లను, ఎస్ఎస్టి బృందాలను ఏర్పాటు చేసి డబ్బు, మద్యం తరలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షా







సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చర్చించిన అంశాలలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన అన్ని చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రూట్ మ్యాపులను ఎంపీడీవో లు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రెండు రెవెన్యూ డివిజన్ల వారీగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్ పోస్ట్, ఎస్ఎస్ టి బృందాలు తనిఖీలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు నియమించు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల, రూట్ ల ఏర్పాటు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో సజావుగా ఎన్నికల నిర్వహణపై సమీక్ష చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ లు రవి, రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు కల్పన, లక్ష్మీ రమాకాంత్, సస్వరూప, ఆర్డిఓ ఉమారాణి, ఇతర అధికారులతో పాటు ఏసీపీలు పాల్గొన్నారు.

# గ్యారంటీల పేరుతో మోసం చేసిన పార్టీకి బుద్ధి చెప్పాలి



చిట్యాల, అక్టోబర్ 6 మేజర్ న్యూస్: ఆరు గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ అన్నారు. సోమవారం మండలలోని అందుకుతండ, వెంచరామి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి తిరుపతి ఆధ్వర్యములో కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క గ్యారెంటీని తీర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. హామీలలో ప్రజలను మోసం చేస్తూ మళ్ళీ రాబోయే స్థానిక ఎన్నికలలో ఓట్ల కోసం విచ్చేస్తే వారికి తగిన బుద్ధి చెప్పాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, కాసు కుమార్, భూక్య రాజు, పల్లె శశిధర్ రెడ్డి, భూక్య మోహన్, కాసు సురేష్, మేకల పోశాలు, పుల్లల సదయ్య, అన్నబోయిన నరోత్తం, పుల్లల వెంకటేష్, ఆడకాని శ్రీనివాస్, కాసు శ్రీనివాస్ కాసు రాజయ్య, కాసు సందీప్, కుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక తవ్వకాలపై ప్రజల సలహాలు సందేహాలు తెలపాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు క్రైమ్, అక్టోబర్ 6, (మేజర్ న్యూస్ సూర్య): జిల్లా వ్యాప్తంగా ఇసుక తవ్వకాల పై జిల్లా స్థాయి నివేదిక సమర్పించవలసినదిగా, జిల్లాలో గల సాంకేతిక శాఖలైన నీటిపారుదల, భూగర్భజల, గనులు, భూగర్భశాఖ, ప్రాజెక్ట్ ఆఫీసర్, టి.జి.యం.డి.సి, ఫారెస్ట్, రెవెన్యూ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వారి కార్యాలయాలను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సోమవారం ఆదేశించారు. సంబందిత శాఖల అదికారులు వారు తమ తమ శాఖల వారీగా నివేదిక సమర్పించగా వాటిని పూర్తి స్థాయి జిల్లా సమగ్ర నివేదికగా మార్చడం జరిగినది. ఈ నివేదిక జిల్లా వెబ్ సైట్ జ్టిఇటు//ఊజూఊఙ్ఘుజ్ఘుఃఙ్ఘు.జౌరి.జీ నందు ప్రజల సమాచార నిమిత్తమై పొందపరచడమైనది. ధీనిపై ప్రజల యొక్క అమూల్య సలహాలు, సందేహాలు, ఇతర అభ్యంతరాలు ఏమైనా ఉంటే అక్టోబర్ ఆరో తేదీ నుండి, 25 అక్టోబర్ 2025 లోగా ౖఛీరుఝుజుఝుఊజూఊఙుఝ్ఘుజీజూ.ఛీౌరుఝు నకు లేదా గనులు, భూగర్భ శాఖ కార్యాలయము, సంక్షేమ భవనము, ములుగు జిల్లా పరిశీలనకు పంపవలసినదిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.యస్ ప్రకటనలో కోరారు.

# డిప్యూటి కలెక్టర్ రాకేష్ కు ఘన సన్మానం



వర్ధన్నపేట అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటివల విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాలలో డిప్యూటి కలెక్టర్గా సెలెక్ట్ అయిన రాయపర్తి మండలం బంధనపల్లి గ్రామానికి చెందిన దళిత జాతి ముద్దుబిడ్డ ఇల్లందుల రాకేష్ ను సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో మాస్ (మహఆది సేవ సమితి) సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇటివల నిర్మల్ జిల్లా డిప్యూటి కలెక్టర్ గా ఇల్లందుల రాకేష్ నియమించబడిన సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి రాగా వరంగల్ డిసిహెచ్ఓ డాక్టర్ రాంమూర్తి, మాస్ సభ్యులు డాక్టర్ అలువాల విజయ్ కుమార్, సీనపల్లి విక్రమ్ కుమార్, కొండేటి మధు, కొండేటి భాస్కర్, మేడ సుదర్శన్ లు డిప్యూటి కలెక్టర్ రాకేష్ ను శాలువా, పూలబోకేతో ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతిలో జన్మించి కడు పేదరికం పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి గ్రూప్ 1 ఫలితాలలో డిప్యూటి కలెక్టర్ గా ఎంపిక కావడం చాల గర్వంగా ఉందని వారు అన్నారు. అతి త్వరలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహాఆది సేవ సమితి చేస్తున్న యజ్ఞాన్ని పరిచయం చేసి డిప్యూటి కలెక్టర్ రాకేష్ ను మాస్ లోకి ఆహ్వానించారు.



## అధికారులు సమన్వయము గా పని చేయాలి

### ఎన్నికల ప్రవర్తన నియమావలి పక్కాగా అమలు కావాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 6 మేజర్ న్యూస్: స్థానిక సంస్థ ల నేపథ్యంలో జిల్లా లో మాడల్ కోడ్ పక్కాగా అమలు అయ్యేలా అధికారులు విధులను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి పోలీస్, రెవిన్యూ, ఎంపీడీఓ మొదలగు శాఖలకు చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూక్రిటికల్, సెన్సిటివ్ పోలీస్ స్టేషన్ లను మరొకసారి క్షేత్ర స్థాయి లో పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. ప్రతి మండలం లో తహసీల్దార్, పోలీస్,ఎంపీడీఓ అధికారులు సమన్వయముగా పని చేయాలన్నారు. మండల స్థాయి లో ఏర్పాటు చేయవలసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల కై సరైన కార్యాలయం, ప్రదేశాన్ని ఎంపిక చేయాలన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీం లలో విధులు నిర్వహించే అధికారులకు ఒరియేంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ కు అవసరమైన ఏర్పాట్లను పక్కాగా చేయాలన్నారు.మాస్టర్ ట్రైనర్ ల ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్క అధికారి కి మరోసారి ఎన్నికల నిర్వహణ పైన ఉన్న సందేహాలను నివృత్తి చేపించాలన్నారు. గూగుల్ మీటింగ్ లో అదనపు కలెక్టర్ లు,డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీ వో లు, ఏసీపీ లు, జడ్పీ డిప్యూటీ సీఈవో, డీపీవో, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్ల లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

### పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కాటారం డిఎస్పి సూర్యనారాయణ



మల్హార్, అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. సోమవారం కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ తో కలిసి మండల కేంద్రమైన తాడిచెర్ల లోని హనుమాన్ జంక్షన్ నుంచి పాత గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని 246-247 పోలింగ్ కేంద్రాల వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాటారం డిఎస్పి సూర్యనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేల సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సివిల్, టిజిఎస్పీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముందస్తు ప్రణాళిక ప్రకారం

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు

రానున్న ఖరీఫ్ సీజన్లో 237 కొనుగోలు కేంద్రాలు

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

2025 - 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు

కేంద్రాల ఏర్పాటు సన్నాహక సమావేశం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6,మేజర్ న్యూస్ (సూర్య): రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.25-26, ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ కోసం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐకెపి, గిరిజన కార్పొరేషన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా సుమారు (237) కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా



ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుంద న్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వారా స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు కొనుగోలు రవాణా,తదితర, ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాచ్చర్స్, మిషన్లు, తదితర అంశాలపై క్షేత్రస్థాయి అధికారులందరికీ శిక్షణ తరగతులు నిర్వహించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, డిఏఓ విజయనిర్మల, డిఎం సివిల్ సప్లై క్రిష్ణవేణి, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ఎల్డిఎం, ఆర్డీవో సాయిచరణ్, దేవ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 6 (మేజర్ న్యూస్): ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలసి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీలకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జెడ్పిటిసికి రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వాలు రిటర్నింగ్ అధికారులు





హ్యాండ్ బుక్ లో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టీ పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్.ఓ. లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పనులు వేగవంతం చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పనులు వేగవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మిలు పాల్గొనికాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ లో గ్రీన్ కవరింగ్, ఆర్ఓబి పనులు, కుడా లేఅవుట్, డ్రైనేజ్ , ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ తదితర పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ మాస్టర్ ప్లాన్ ఆమోదించి అత్యాధునిక సదుపాయాలతో పార్కును అభివృద్ధి చేయుటకు ప్రణాళిక బద్దంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు , కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్ల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, హౌసింగ్ లేఅవుట్, స్కూల్ బిల్డింగ్స్, గ్రామపంచాయతీ, వెటర్నరీ ఆసుపత్రి, పబ్లిక్ హెల్త్ సెంటర్, వాటర్ సప్లై, పవర్ సప్లయ్, పనులు వేగవంతంగా చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో 12 వేల ప్లాంటేషన్ 15 రోజుల్లో పూర్తి చేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. సమావేశంలో ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్ స్వామి, కుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్



రెడ్డి , ట్రాన్స్ కో ఎస్ఇ, ఇరిగేషన్ ఎస్.ఇ, ఇఇ, ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ గౌతంరెడ్డి, మిషన్ భగీరథ మాణిక్యరావు,ఆర్ అండ్ బి డిఇ దేవిక, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్, సంగెం తహసిల్దార్ రాజ్ కుమార్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



హనుమకొండ, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాంపూర్ లోని వివిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల, మడికొండ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపునకు ఈ రెండు విద్యా సంస్థల్లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, కాజీపేట తహసీల్దార్ బాపు సింగ్, అధికారులు పాల్గొన్నారు.



### సమాచార హక్కు చట్టం పైన
# అవగాహన కల్పించాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 6 మేజర్ న్యూస్:సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు ఈ నెల 5 వ తేదీ నుండి మొదలైన సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి సమాచార హక్కుచట్టం అమలుకు కృషి చేయాలన్నారు ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనం మొదలగు అంశాల మీద అవగాహనను పెంచడానికి, ప్రజలకు ఈ చట్టం ప్రాముఖ్యతను తెలియజేయడానికి వారోత్సవాలు ఎంతగానో దోహద పడతాయన్నారు

# విద్యార్థులలోని సృజనాత్మకత ను వెలికితీయాలి

### డిజిటల్ తరగతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాఠ్యాంశాలను పూర్తిచేయాలి
### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
### పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్06,మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులలోని సృజనాత్మకత ను వెలికితీసేలా పాఠ్యాంశాల ను భోదించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మహబూబాబాద్ మండలం లోని ముత్యాలమ్మ గూడెం బాలికల ఆశ్రమ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, మండల ప్రాథమిక పాఠశాలను, కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని కిచెన్ షెడ్ ,డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, లైబ్రరీ తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల యొక్కవివరాలను, వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థులతో ముచ్చటించి వారి విషయావగహన పరీక్షించారు. విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం, డిజిటల్ తరగతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాఠ్యాంశాలను పూర్తిచేయాలన్నారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనంతో పాటు, మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.క్రమం తప్పకుండా పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, వారి యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్య సానిటేషన్ చేయాలన్నారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 06 మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్ధవంతంగా నిర్వహణపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు ఆల్ నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిషా నిర్దేశం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని



ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, ఆడిట్ అధికారి మానస, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, సిపిఓ బాబురావు, మత్స్యశాఖ అధికారి విజయకుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.






# వర్షంతో కురుస్తున్న మండలపరిషత్ భవనం..!




### నానుతున్న విలువైన ఫైళ్లు, కంప్యూటర్లు ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు

తాడ్వాయి అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం వర్షాలకు కురుస్తుంది.భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. ఇటీవల వరుస కురుస్తున్న వర్షాల తో కార్యాలయం సిబ్బంది ఫైళ్లు, కంప్యూటర్ లు నాని ఇబ్బ ందులు ఎదుర్కొంటూ బిక్కుబిక్కుమంటూ ఉద్యోగస్తులు విధులు





నిర్వహిస్తున్నారు.మండల పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు కార్యాలయానికి పనులకోసం వస్తు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నూతన భవనం నిర్మించాలని అధికారులు ప్రజలు కోరుతున్నారు.

**ఎంపీడీవో సుమన వాణి.**

వర్షాలు పడుతున్నప్పుడు భవనం కురుస్తున్నది నిజమే నూతన భవనం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం త్వర లోనే భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు.



# డివిజన్ లో పెండింగ్ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### 29 వ డివిజన్ లో పెండింగ్ పనుల పరిశీలన



వరంగల్ టౌన్, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లో సోమవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పెండింగ్ లో ఉన్న పైప్ లైన్ పనులు సి సి కెమెరా ల ఏర్పాటు, కొత్త కరెంట్ స్థంభాల ఏర్పాటు, శానిటేషన్ తదితర పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ డివిజన్ లో ఆగిపోయిన పైపు లైన్ పనులను వెంటనే మొదలు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. డివిజన్ లోని ప్రధాన జంక్షన్ ప్రాంతాల్లో హైమాస్ట్ లైట్ లు ఏర్పాటు చేసి వాటికి సి సి కెమెరా లను అమర్చాలని పేర్కొన్నారు. డివిజన్ లలో ఉన్న పాత విద్యుత్ స్థంభాల స్థానం లో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని రామన్న పేట గాంధీ బొమ్మ వద్ద సిసి కెమెరా ల ఏర్పాటు తో పాటు సుందరీకరణ పనులు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో డిఈ శ్రీకాంత్ ,వార్డు ఆఫీసర్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలు పరిశీలించండి



**నగర మేయర్ గుండు సుధారాణి**

**సిపిపిఎఫ్ లో భాగం గా శక్తి, పిడబ్ల్యుసి ఏజెన్సీ ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**80- 100 టన్నుల బయో గ్యాస్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించాలన్న మేయర్**

**కమిషనర్ తో కలిసి దృశ్య మాధ్య సమీక్ష లో పాల్గొన్న మేయర్**

వరంగల్ టౌన్, అక్టోబర్ 6 ,మేజర్ న్యూస్ సూర్య: నగరం లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సి బి జీ)ఏర్పాటుకు గల అవకాశాలు పరిశీలించాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు.బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం క్లైమేట్ ప్రాజెకట్స్ ప్రిపరేషన్ ఫెసిలిటీ (సిపిపిఎఫ్)లో భాగం గా శక్తి, పి డబ్ల్యు సి ఏజెన్సీ లు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమానికి మేయర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సం దర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరం లో 80 - 100 టన్నుల సామర్థ్యం గల బయో మిథనైజేషన్ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అందుకు అనుగుణం గా డి పి ఆర్ తయారు చేయాలని ఇందుకోసం రెండు ఏజెన్సీ లతో కార్పొరేషన్ ఒప్పందం కుదుర్చుకొని డి పి ఆర్ తయారీ కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఇరు ఏజెన్సీ లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందజేశారని తెలిపారు. ఇందుకోసం నగరంలో అవలంబించే శానిటేషన్ విధానాలను వారు సూక్ష్మ స్థాయి లో పరిశీలన చేసి ప్రజల సహకారం తో పాటు తడి పొడి చెత్తను వేరు చేసి అందజేయడానికి ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అంశాలను వారు సూచించడమే కాకుండా చెత్త సేకరణ లో భాగం గా కమర్షియల్ చెత్త సేకరణ, హౌస్ హోల్ ల సహకారం, చెత్త రవాణ తీరు, డంప్ యార్డ్ కు తరలించే పద్దతులు అధ్యయనం చేస్తారని తెలిపారు. ప్లాంట్ ఏర్పాటు కు సంబంధించి మన కెపాసిటీ కి అనుగుణం గా 10 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, ప్లాంట్ రూపకల్పనలో పి పి పి మోడ్ విధానాన్ని అవలంబిస్తారని పేర్కొన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ - 2016 ప్రకారం గా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని డి పి ఆర్ సిద్ధం చేస్తారని ఈ సందర్భం గా మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ , సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి ,ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు మహేందర్ ,రవి కుమార్ ,సంతోష్ బాబు, డి ఈ శివానంద్ తో పాటు ఎన్ ఐ యు ఏ కో- ఆర్డినేటర్ అనురీత ,పి డబ్ల్యు సి మేనేజర్ రాహుల్ జీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య



కేసముద్రం,అక్టోబర్ 6: కేసముద్రం మండలం,పీక్ల తండాకు చెందిన గుగులోత్ భాస్కర్ (40) ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ట్రైనీ ఎస్ఐ మెంతుల నరేష్ తెలిపారు. సోమవారం ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు భాస్కర్ కు తండా శివారులో మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది.గత కొన్ని రోజులుగా కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు డబ్బులు సరిపోక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం తెల్లవారు జామున మృతుని భార్య సరిత మేల్కొని చూడగా వాళ్ళ ఇంటి ముందు ఉన్న కొట్టంలో ఆమె చీరతో భాస్కర్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు ఎన్ఐటిలో బీటెక్ చేస్తుండగా, మరొక కుమారుడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతుని భార్య సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**ఉనికి కోసమే బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు ప్రచారాలు**

**సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్**



తాడ్వాయి అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : ఉనికి కోసమే బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డులతో ప్ర చారాలు చేస్తుందని అని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ములుగు జిల్లాలో ఎక్కు వ అభివృద్ధి అ యింది అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ అన్నారు. ఊర ట్టంలో మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు వస్తు న్నాయి కాబట్టి ఆ పార్టీ కి ప్రజలు గుర్తుకు వచ్చారు.మేనిఫెస్టో లో పెట్టిన హామీలు 99 శాతం అమలు చేసాం అని మిగతా ఏమైనా హామీలు ఉంటే ఇంకా మూడు సంవత్సరల కాలం ఉంది అని కెసిఆర్ తెలంగాణ వస్తే మొదటి సీఎం దళితుడే అని మొదటి జి ఓ గిరిజన రిజర్వేషన్ 12 శాతం పెంచుడు అని ఒక వేయి హామీలు ఇచ్చి అమలు చేయలేదు. ప్రజలు మర్చిపోలేదు అని ఇప్పుడు బాకీ కార్డు పేరుతో ప్రతిపక్షం వాళ్ళు మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుతున్నారు.ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన లోకల్ బాడీ ఎన్నికలలో బుద్ది చెప్పడం ఖాయం అని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏజెన్సీ గ్రామాలు అభివృద్ధి చెందాయని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు.



## క్రీడాకారులకు పండ్లు, క్రీడా దుస్తుల పంపిణీ

కాటారం, అక్టోబర్ 06, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం లో జరుగుతున్న డిపిఎల్ క్రికెట్ పోటీల్లో మహి 333 డిసైడర్ జట్టుకు క్యాప్స్ రాజేష్ రెడ్డి , ప్రతి మ్యాచ్ కు పండ్లు, కూల్ డ్రింక్స్ సోనాపెల్లి సాయి రెడ్డి స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఎక్కడ అలసిపోకుండా దృఢంగా ఉండేందుకు ఇవి పంపిణీ చేశామన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహి 333 డిసైడర్స్ కెప్టెన్ రాకేష్, మహేష్, చల్ల ప్రశాంత్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు...

## విస్తృతంగా వాహన తనిఖీలు



గీసుగొండ అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య)వాహనాల తనిఖీలో భాగంగా సోమవారం కోటగండి వద్ద గీసుగొండ ఎస్ఐ లు రోహిత్,అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు.తనిఖీ సమయంలో లైసెన్స్,వాహనపత్రాలు,ఇన్సూరెన్స్,పొల్యూషన్ పత్రాలు, హెల్మెట్ లేని వారికి జరిమానా విధించారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ద్విచక్ర ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ



టేకుమట్ల అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన మామిళ్ళ భాస్కర్ (పోస్ట్ మెన్)ఇటీవల ద్విచక్ర వాహనం నడుపుతూ అదుపుతప్పి రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలపాలై హనుమకొండ రోహిణి హాస్పిటల్ చికిత్స పొందు తున్న తరుణంలో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరమండ్ల క్రాంతి. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలుగురి అనిల్. నాయకులు గొల్లపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కై ఏర్పాట్లు పూర్తి





**మొత్తం 309 కేంద్రాలు**

**రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు జరగాలి**

**కేంద్రాలలో అన్ని వసతులు పక్కాగా ఉండాలి**

**నిర్వాహకులు నిరంతరం అలర్ట్ గా ఉండాలి**

**రిజిస్టర్ల నిర్వహణ పక్కగా ఉండాలి**

**గత రెండు సీజన్ లో రికార్డు స్థాయి లో కొనుగోలు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 6 ,మేజర్ న్యూస్: గత రెండు సీజన్ లలో రికార్డు స్థాయి లో ధాన్యం కొనుగోలు జరిగిందని ఈ సారి కూడాపక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు వానాకాలం( ఖరీఫ్) పంట కొనుగోలు కు సంబంధించి ఆర్డీ ఓ, సివిల్ సప్లై డి ఆర్డీ ఓ, మార్కెటింగ్, మార్కుఫెడ్, జిల్లా, మండల, గ్రామ స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్టీఓ, గన్ని గోదాం ఇంచార్జి లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రసిడెంట్ లతో సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సంవత్సరానికి సంబందించి జిల్లా లో 2,13,978 ఎకరాల్లో వరి పంట సాగు అయినట్లు తెలిపారు. 5,43,057 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా కాగా 2,05,057 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి వస్తుందని అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు. సన్న రకం కు మద్దతు ధర 2389 రూపాయలు కాగా బోనస్ గా కింటల్ కి 500 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అలాగే దొడ్డు రకం కి 2369 రూపాయల మద్దతు ధర ఉందన్నారు. దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం ఐకేపీ 116, పిఎసిఎస్ 82 కేంద్రాలను, అలాగే సన్నరకం ధాన్యం కొనుగోలు కై 69 ఐకేపీ, 42 పిఎసిఎస్ సెంటర్ లను ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రం లో కొనుగోలు కి సంబంధించిన రిజిస్టర్ లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు,వేయింగ్ యంత్రాలు,టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఏ రోజు వచ్చిన ధాన్యం అదే రోజు కొనుగోలు అవ్వాలని రైతులు వెయిటింగ్ చేసే పరిస్థితి ఉండకూడదన్నారు.ప్రతి కేంద్రం లో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అన్ని రిజిస్టర్ లు అప్ డేట్ గా ఉండే విధంగా చూడాలని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రదర్శించాలన్నారు. ఎంత ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేశారు, తేమ శాతం ఎంత ఉంది, రైస్ మిల్ కు ఎంత ధాన్యం పంపించారు, ఎంత మంది రైతుల కు పే మెంట్ అయ్యింది మొదలగు వివరాలన్నీ ప్రతి కేంద్రం లో ఉండాలని పేర్కొన్నారు. అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులను నిర్వాహకులు కల్పించాలన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాల పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తేమ శాతం చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఏ రోజుకారోజు కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి రైతుల ఖాతాలో త్వరగా నగదు జమ అయ్యేలా పర్యవేక్షణ జరగాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా నిర్వాహకులు తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వివిధ విభాగాలకు సంబంధించి 61 ఫిర్యాదుల స్వీకరణ**

**ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్**




వరంగల్ టౌన్, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు . సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరార్థమై ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎస్ ఈ సత్యనారాయణ, డిఎఫ్ఓ శంకర్ లింగం, సిహెచ్ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ సమ్మయ్య ,పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలి



**ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు**

**పోలీస్ శాఖతో కలిసి సమన్వయంగా పనిచేయాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగేలా నోడల్ అధికారులు ప్రణాళిక బద్దంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల నిమిత్తం జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అన్నారు. ఓటర్ల జాబితా ప్రదర్శన, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్స్ ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, రూట్ల వారిగా రవాణ, వ్యయ పరిశీలన, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సామాగ్రి సరఫరా వంటి అంశాల్లో ప్రణాళిక బద్దంగా ముందస్తు గా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ను ఖచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖతో సమన్వయంగా పని చేయాలని సూచించారు. నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, సంబంధిత నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీ గా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



## మండల ప్రత్యేక అధికారి - డి.సురేష్

గీసుగొండ అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): మండల పరిధిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల ను పోలీస్,రెవెన్యూ, పంచాయితి రాజ్ శాఖ అధికారులు సమన్వయం తో నిర్వహించాలని గీసుకొండ మండల అధికారి డి.సురేష్ అన్నారు.ఆయా శాఖల అధికారులు,సిబ్బందితో ఎన్నికల నిర్వహణ, ఎన్నికల నియమావళి పై మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమీక్షా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో 9 ఎంపిటిసి ప్రాదేశిక నియోజకవర్గాల్లో 28908 ఓటర్లు వున్నట్లు ఆయన తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణ ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నియమావళి పై గ్రామ స్థాయి అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవ్వహణ కల్పించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక పోలిస్ నిఘా వుంటుందని సిఐ విశ్వేశ్వర్ తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించే గ్రామ స్థాయి ఉద్యో గులు, సిబంది పై చర్యలు తప్పవని తహసిల్దార్ యం.డి రియజుద్దీన్ హెచ్చరించారు.

ఎన్నికల నిర్వహణ కు అధికారులను,సిబ్బంది నియామకం చేపట్టినట్లు ఎంపిడిఓ వి.కృష్ణవేణి తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంపిఓ పాక శ్రీనివాస్ లు,యస్ ఐ అనిల్ కుమార్,ఆర్ వో,ఎ అర్ వో లు,వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు,పంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇల్లందుల రాకేష్ ను సన్మానించిన మాస్ ప్రతినిదులు



రాయపర్తి, అక్టోబర్ 6(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని బంధన పల్లి గ్రామానికి చెందిన ఇల్లందుల రాకేష్ ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి నిర్మల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా నియతులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం మహా ఆది సేవ సమితి నాయకులు శాలువాతో సన్మానించి జ్ఞానాన్ని పరిచయం చేసి మాస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువును కష్టపడి ఇష్టంగా చదువుకుని డిప్యూటీ కలెక్టర్ హోదా పొందిన రాకేష్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మహానటి సేవా సమితి సభ్యులు అలువాల విజయ్ కుమార్, వరంగల్ డిసిహెచ్ఎస్ డాక్టర్ రామ్మూర్తి, కొండేటి మధు, కొండేటి భాస్కర్, సుదర్శన్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం బోనస్ వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షు లు రాపర్తి సోమయ్య



జఫర్ గడ్, అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లాలో రైతుల వద్ద కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల నాయకుల సమావేశం నల్ల తీగల శ్రీను అధ్యక్షతన జరిగింది.సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులు పండించే దొడ్డు, సన్నరకం ధాన్యానికి క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ వాస్తవానికి కేవలం సన్నరకం ధాన్యానికే బోనస్ ప్రకటించి, దానిని కూడా ఇప్పటి వరకు పూర్తిగా విడుదల చేయలేదని విమర్శించారు.జనగాం జిల్లాలో 5715 మంది రైతుల వద్ద నుండి సుమారు 2,54,716 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడిందని, దానికి సంబంధించిన రూ.12 కోట్ల బోనస్ ఇప్పటికీ పెండింగ్లో ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు రైతులకు బోగస్గా మారుతున్నాయని అన్నారు.ప్రభుత్వం రైతులను నమ్మకద్రోహం చేయడం ఆపి, వెంటనే బోనస్ నిధులను జమ చేయాలని, అలాగే అన్ని రకాల పంటలకు బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు సముద్రాల దుర్గయ్య, ఏం డి ఖాదర్ బాబు, నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడికి ఆర్థిక సాయం



గీసుగొండ అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): తమతో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు తోటి మిత్రులు. గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన కురుమిళ్ళ వేణు తండ్రి నరసింహా రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం నరసింహ రాములు దశ దిన కార్యక్రమంలో వేణు బాల్య మిత్రులు రూ.23 వేలు ఆర్థిక సాయం చేశారు.కార్యక్రమంలో రాగిరి రాజేందర్,కోట బాబు,వాజిద్ పాషా,రాజు పాల్గొన్నారు

## ములుగు డీఐగా సతీష్ చంద్ర

ములుగు టౌన్, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా భూమి కొలతలు మరియు రికార్డుల కార్యాలయ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేగా వి.సతీష్ చంద్ర బాధ్యతలు స్వీకరించారు. సోమవారం డీఐగా విధుల్లో చేరగా జిల్లాలోని సర్వేయర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేవారు. గతంలో జనగామ డీఐగా పనిచేసిన సతీష్ చంద్రను ములుగుకు బదిలీ చేశారు. ములుగులో పనిచేసిన రాజనర్సయ్యను హన్మకొండ జిల్లాకు బదిలీ చేశారు. నూతన డీఐని ములుగు మండల సర్వేయర్ సత్యనారాయణతోపాటు లైసెనస్డ్ సర్వేయర్లు సన్మానించారు.

## ఆర్థికసాయం అందజేత



గీసుగొండ అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): మనుగొండ గ్రామానికి చెందిన కురిమిళ్ళ నరసింహా రాములు ఇటీవల మరణించారు .విషయం తెలుసుకొన్న ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి రూ .5వేలు ఆర్థిక సహాయం పంపగా జిల్లా నాయకులు వీరగోని రాజ్కుమార్ ,రడం భరత్,తుప్పరి వికాస్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఆర్థిక సాయం అందచేశారు.కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



చిట్యాల, అక్టోబర్ 6 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన జంగ శ్రీధర్ తండ్రి జంగా భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ. పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలుకల రాయ కోమురు, మాజీ ఎంపీటీసీ అనిల్, యూత్ నాయకులు అల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

గణపురం రూరల్ అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మామిడి పెద్ద రాజయ్య, నగరంపల్లి గ్రామానికి చెందిన మేకల సలేంద్రం, ధర్మారావుపేట గ్రామానికి చెందిన పూజారి మల్లయ్య అనారోగ్య కారణాలతో మరణించగా వారి కుటుంబ సభ్యులను గణపురం మండల బిఆర్ఎస్ నాయకులు సోమవారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మృతులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు,రామంచ భద్రయ్య ,గంధం ఓధాకర్, మద్దెల అశోక్, చాడకిష్ట స్వామి, గండు శ్రీధర్, ఆకుల తిరుపతి, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజకుమార్, పోతుల విజేందర్, తిప్పని విష్ణు, ఆకుల వీరాస్వామి, బండారి మహేందర్, మంగ రాజు,మల్లారపు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



### సమయ పాలన పాటించి మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

మల్హార్, అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్, మెడిసిన్, స్టోర్ రూమ్, ల్యాబ్, ఇతర రికార్డులు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవల పై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సమయ పాలన పాటించాలని విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిడిఎం నల్ల మదుబాబు, పిహెచ్ సి వైద్యాధికారి వినయ్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే నిలదీయండి

### ఇంటింటికి బాకీ కార్డుల పంపిణీ

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి



టేకుమట్ల అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో అధికార దాహంతో అడ్డగోలు హామీలను ప్రజలకు ఇస్తూ వాటిని అమలు చేయడం విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తుందని, ఆరుగారెంటులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగావిఫలం అయిందని, అమలుకు నోచుకోని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలోకి వస్తే నిలదీయండి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. సోమవారం టేకుమట్ల మండల కేంద్రంతో పాటు రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ చేశారు. అనంతరం టేకుమట్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీల అమలు చేయకుండా ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని, వృద్ధాప్య, వితంతువు పింఛన్లు 2000 నుండి 4000 ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని, వికలాంగులకు 4000 నుంచి 6000 వరకు పెంచుతామని, ప్రతి మహిళకు 2500 రూపాయలు ప్రతినెల ఇస్తామని, రైతు భరోసా 15000 ఇస్తామని ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఉచితంగా పంపిణీ చేస్తామని, అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడి ఉందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్లు, స్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు ఏర్పాటు చేసి హరితహారం ద్వారా మొక్కల పెంపకం లాంటి అనేక బృహత్తర కార్యక్రమాలు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసినవే అని బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఉమ్మడి చిట్యాల మండలం మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ లు ఆది సునీత రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి ,మాజీ సర్పంచులు నల్లబెల్లి రమా రవీందర్,ఉద్దే మారి మహేష్ యాదవ్, కొలిపాక రాజయ్య, పొన్నం కోమల చంద్రయ్య, నేరెళ్ల శ్రీనివాస్, గజ్జి సుజాత రమేష్,



తోడేటి రవీందర్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ఎండి అక్రమ్, బి ఆర్ఎస్ యూత్ మండల నాయకులు నాన వేణి కుమార్, పోతన వేణి అరుణ్ కుమార్, గి రవేన భాస్కర్, మచ్చ శ్రీకాంత్, మండల నాయకురాలు భాగ్యలక్ష్మి, మండల నాయకులు మారం లింగారెడ్డి, బాబురావు, అంబాలపైడి, రాజిరెడ్డి, గువ్వాడి లక్ష్మణ్, గువ్వాడ శివ, కట్ల శ్రీనివాస్ టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, కార్తీక్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



# షరతులు లేకుండా పత్తి, మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలి



### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు డిమాండ్

గీసుగొండ అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని రైతుల పత్తి, మొక్కజొన్న పంటలను ఎలాంటి షరతులు పెట్టకుండా మొత్తం పంటలను సిసిఐ మార్క్ ఫైడ్ సంస్థల ద్వారా తక్షణమే ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరలు చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతూ ఉన్నత శ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరంగల్ తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి వర్గం ఆధ్వర్యంలో సోమవారం మెమోరాండం అందచేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ రైతుల పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం సీటు ప్లస్ 50% అదనపు ధరలతో మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా మద్దతు ధరల చెల్లింపు గ్యారెంటీ చట్టం చేసి అమలు జరపాలని ఐదు సంవత్సరాల నుండి ఢిల్లీ సరిహద్దులో వందలాది మంది రైతులు ప్రాణత్యాగాలు చేసి వేలాది మంది రైతులు పోరాడుతుంటే దిగివచ్చిన ప్రభుత్వం రైతుల డిమాండ్లు నెరవేర్చుతామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఈ ఏడు కూడా రైతుల పంటలకు అశాస్త్రీయంగా అరకొరగా పత్తి పంటకు ఎనిమిది వేల ఒక వంద రూపాయలు మక్కా జొన్న లు 2400 రూపాయలుగా మద్దతు ధరలు నిర్ణయించి మరో పక్కన విదేశీ పత్తి దిగుమతులపై అమలులో ఉన్న 11% దిగుమతి సుంకాన్ని రద్దుచేసి బడా పారిశ్రామికవేత్తలకు వందల కోట్ల రూపాయల లాభాన్ని చేకూర్చిన ప్రభుత్వం మన పత్తి రైతుల కృత్తికలపై మాత్రం కత్తులు పెట్టింది.ఆశాస్త్రీయంగా నిర్ణయించిన ఆ మద్దతు ధరలైన రైతాంగానికి అందించేందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనడానికి గత 15 రోజుల నుండి పంటలు చేతికొచ్చిన రైతులు పత్తిని నాలుగు నుండి 6 వేల లోపు మక్కలు 2000 నుండి 2100 లోపు దళారులకు విక్రయించుకొని దారుణంగా నష్టపోతుంటే సిసిఐ మరియు మార్క్ఫెడ్ సంస్థలచే పంటలకు కొనుగోలు చేసి మద్దతు ధరలు ఇప్పించే ప్రయత్నం చేయకపోవడమే ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని చందర్ రావు మండిపడ్డారు.అసలే మొదట్లో వర్షాలు సరిగ్గా కురువక ఆ తరువాత కురిసిన అధిక వర్షాలతో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకు పంటలు దిగుబడును పూర్తిగా పడిపోయినందున పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాలేని స్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు నిబంధనల పేరుతో పితిరి గద్దల కోసం బక్కగొడ్లను బలి ఇచ్చినట్టు కార్పొరేట్స్ కు మార్కెట్ దళారులకు రైతుల రక్తాన్ని పాలకులే దోచు పెట్టేందుకు సిద్ధపడుతున్నారని చంద్రరావు ఆందోళన వ్యక్తం చేశారు.ఇక్కడ ప్రభుత్వం గమనించాల్సింది నిబంధనల పేరుతో సీసీఐ వారు నాణ్యత లేదని సాకు చూపి రైతుల పంటలను తిరస్కరిస్తే అదే పంటలను తక్కువ ధరతో కొనుగోలు చేసిన దళారులు టి ఆర్ ల పేరుతో తిరిగి సీసీఐ వారికే మిల్లుల వద్ద విక్రయించి మద్దతు ధర పేరుతో వందల కోట్ల రూపాయలు ప్రభుత్వ సొమ్మును కాజేసినారనేది అనేక విచారణ సంస్థల నివేదికలు బహిరంగపరిచినాయి అదే సమయంలో ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసిన పంటను కూడా మార్కెట్లో వ్యాపారం చేసుకుంటున్నారు అలాంటప్పుడు నిబంధనల పేరుతో రైతాంగానికి ఇబ్బందుల పాలు చేయడం ప్రభుత్వానికి కలిగే లాభం కన్నా దళారులు పొందే లాభం అధికంగా ఉంటుంది అంతిమంగా ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతున్నది లేదు కానీ రైతులు మాత్రం దారుణంగా నష్టపోతున్నారు . పంట నాణ్యతా లోపాలకు ప్రకృతి వైపరీత్యాలే కారణం కానీ రైతులు ఎంత మాత్రం కాదు అలాంటప్పుడు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని చందర్ రావు ప్రశ్నించారు. అందుకే రైతులను షరతుల పేరుతో నష్టపరచడం ప్రభుత్వాలకు క్షేమం కాదని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రైతుల పత్తి మొక్కజొన్నలను మద్దతు ధరల ప్రకారం మొత్తం పంటలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని చందర్ రావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు బాషిపాక రమేష్ సహాయ కార్యదర్శి గోనె కుమారస్వామి కోశాధికారి కూస సంపత్ కుమార్, జిల్లా నాయకులు బల్చు కూరి నరసయ్య,మాదం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి



### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

వర్ధన్నపేట అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద మొత్తంలో ఎంపీటీసీ జెడ్పిటిసి అభ్యర్థులను గెలిపించుకొని మండలంలో గులాబీ జెండా ఎగరవేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి లు అన్నారు. మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రామవరం, కట్ర్యాల గ్రామాల ఎంపిటిసి పరిధిలో పరిధిలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కట్రాల గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ ఇన్చార్జులు గుజ్జ గోపాలరావు పూజారి రఘు, మార్కెట్ మాజీ చైర్మన్ గుజ్జా సంపత్ రెడ్డి కట్రాల హై స్కూల్ మాజీ చైర్మన్ చెవ్వల సమ్మయ్య కి పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలో చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలలో అన్ని ఎంపిటిసి పరిధిలో గులాబీ జెండా ఎగరవేసి ఎంపీపీ , జెడ్పిటిసిని కైవసం చేసుకోవాలని, దానికి అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ లోని చేరుతున్న వారిని కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్



నాయకులు తుమ్మల యాకయ్య, సిలువేరు కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుముల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కర్ర వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సోమయ్య, రైతు కన్వీనర్ సత్యం, మాజీ సర్పంచ్ లు వెంకన్న, ఐలయ్య, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళా సోదరి మణులు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రధాని మోడీ చరిస్మాతో బీజేపీ జెండా ఎగురవేయాలి : చందుపట్ల కీర్తి రెడ్డి

చిట్యాల, అక్టోబర్ 6 మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉజ్వల యోజన, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, జనధన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు కోట్లాది కుటుంబాలకు లబ్ధి పొందారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద మధ్య తరగతి ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీలో బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కట్టు బడి పని చేయాలన్నారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలే పార్టీకి మూలధనం, ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ బలం పెరగాలని, స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ గెలుపు లక్ష్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తీగల జగ్గయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గలీఫ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శశి, జిల్లా కార్యదర్శి సుధాగాని శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు మైదం శ్రీకాంత్, రావుల రాకేష్, జిల్లా మండల నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు కార్యదర్శులు శక్తి కేంద్ర ఇన్ చార్జీలు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కమలం సత్తా చాటాలి

### రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి

### మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహణ

### దమ్మన్నపేటలో పలువురు

### బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక



రేగొండ, అక్టోబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కమలం జెండా ఎగురవేసి సత్తా చాటాలని రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డా. కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు బూత్ స్థాయిలో కృషి చేస్తేనే పార్టీ బలపడుతుందని ఆమె అన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డు సభ్యులుగా బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీజేపీకి బలమైన పునాది ఏర్పడుతుందని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల్లో బీజేపీ ప్రభుత్వంపై నమ్మకం పెరగడానికి కార్యకర్తలే కారణమని, ప్రతి గ్రామంలో బీజేపీ పతాకం ఎగిరేసేలా కృషి చేయాలని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. తెలంగాణలో కూడా బీజేపీపై విశ్వాసం పెరుగుతోందని, ఆ విశ్వాసాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిక :

మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారిలో మాజీ ఉప సర్పంచ్ బత్తుల నరసయ్య, వార్డ్ సభ్యులు చీర శ్రీనివాస్, కటంగూరి శ్రీనివాస్, గురిశెట్టి భద్రయ్య, బాలాజీ రాజు తదితరులు ఉన్నారు. వీరిని కీర్తిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికిరణ్, పెండ్యాల రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొల్సాని తిరుపతి రావు, బిజెవైయం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, జిల్లా నాయకులు సుంకరి మనోహర్, బుచ్చిరెడ్డి, దయ్యాల కిరణ్, తూర్పాటి మల్లేష్, శివకృష్ణ, సత్తెనపల్లి శ్రీధర్, గన్ రెడ్డి లింగారెడ్డి, బింగి శ్రీను, శివ రాజు, సంతోష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## చెల్పూర్ లో మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



గణపురం రూరల్ అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య:గణపురం మండలం చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు మాతృమూర్తి శారదా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర నాయకులు గొట్టెముక్కుల కేశవరావు , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి ,భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు , ఐలోని రామచంద్రారెడ్డి, దాసరి రవీందర్ ,తోట శ్రీను ,ఉడుత సాంబయ్య ,పెంచాల రవీందర్ , జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం గౌడ సంఘం అధ్యక్షుడిగా మార్క మొగిలి గౌడ్

### డ్రా పద్ధతిలో నూతన కమిటీ ఎంపిక



గణపురం, అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: గణపురం గీత సహకార సంఘం నూతన అధ్యక్షునిగా మార్క మొగిలి గౌడ్ ఎన్నికయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రా పద్ధతిలో ప్రతి ఏడు నూతన కమిటీని ఎంపిక చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన డ్రాలో అధ్యక్షులుగా మార్క మొగిలి గౌడ్, ఉపాధ్యక్షులుగా మార్క రవీందర్ గౌడ్, డైరెక్టర్లుగా అరెల్లి కుమార్ గౌడ్, మంద రవికుమార్ గౌడ్, దిండు భద్రయ్య గౌడ్, మంద అశోక్ గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, బత్తిని విష్ణు గౌడ్, పోశాల రాజయ్య గౌడ్ లు ఎన్నికయ్యారు. సంవత్సర కాలం పాటు డ్రా పద్ధతిలో ఎంపికైన కమిటీ కొనసాగనుంది.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రజాకర్షణ పథకాలే కాంగ్రెస్ కు వెన్నెముక
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పెద్దవంగర, అక్టోబర్ 6, (సూర్య న్యూస్) స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పాలకుర్తిలో పెద్దవంగర మండలంలోని కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మరబోయిన ప్రదీప్, మాజీ వార్డు సభ్యుడు భూక్య కృష్ణ, నాయకులు ఠాగూర్, ముత్యం, రవి మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాకర్షణ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని, పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత కొత్త అనే తేడా లేకుండా కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

## - పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

కొడకండ్ల,అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం నాడు కొడకండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు,ఎంపీటీసీ జడ్పిటిసి,సర్పంచ్,స్థానాలను గెలుచుకునేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపు ఇచ్చినారు. ప్రజల మద్దతుతో మనం పాలకుర్తి నియోజకవర్గం నుంచి అధికస్థానాలలో విజయాన్ని సాధించి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఒక బహుమతిగా అందించినప్పుడే మన నియోజకవర్గం కు,మరిన్ని అభివృద్ధి రంగాలలో,నిధులు మంజూరు చేయించుకోవచ్చని ఆమె అన్నారు. పార్టీ శ్రేణులు పూర్తి సన్నద్ధతతో ఉండాలని, వారు ఎంపిటిసి స్థానాల కోఆర్డినేటర్లకు సూచించారు. బూత్ స్థాయిలో, సమన్వయాన్ని పెంపొందించి, ప్రజలతో నేరుగా చర్చలు జరిపి,అభివృద్ధి పారదర్శకత, ప్రజాస్వామ్యం పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిబద్ధతను వివరిస్తూ ముందుకు సాగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ, పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. యువత శ్రమిక కర్షక మహిళా అభ్యున్నతి కి భవిష్యత్తు - ప్రజల ఆశయాలకు న్యాయం చేసే మార్గం కాంగ్రెస్ పార్టీయేనని అని ఈ సందర్బంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా నాయకులు ధర్మారపు బిక్షపతి, యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్,టౌన్ అధ్యక్షులు మసురంరవీందర్, మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, ఏఎంసి డైరెక్టర్లు దేశగాని నాగరాజు, బత్తుల వెంకన్న, నారెడ్డి వెంకట్ రెడ్డి,నామల ఈదయ్య, మసురం మనోహర్ వివిధ గ్రామాల అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్





దంతాలపల్లి,అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని రామానుజపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒలాద్రి సత్తిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పరామర్శించారు. సత్తిరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, సత్తిరెడ్డి కుమారుడు గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డిని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట గుగులోత్ భట్టు నాయక్,మండల నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేసముద్రం,అక్టోబర్ 6: కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలు స్థానిక జ్యోతి బాపూలే సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లం నాగేశ్వర్ రావు పార్టీ శ్రేణులతో కలిసి బర్త్ డే కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ ఎంపిటిసి ధరావత్ బాలు నాయక్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఖాన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,పోలేపల్లి వెంకట్ రెడ్డి,కొండ సురేష్, నరేటి కొమరయ్య, శంకర్, రాము,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రషీద్ ఖాన్,మాజీ ఉపసర్పంచ్ రఫీ,గుల్లేపెల్లి రాజేష్, రామచంద్రు,చెడుపెల్లి ఎలందేర్, బోడ విక్కి,ఆగే చిన్న వెంకన్న, నలగుర్తి ఉప్పలయ్య, కోమాకుల రమేష్, జలంపల్లి శ్రీనివాస్, బానోత్ నరేష్, ఆంగోత్ బాల,హనుమ, బానోత్ బాలు, తరాల సుధాకర్,మాజీ సర్పంచ్ దాసు,ఎండీ నవాజ్ అహ్మద్,సామల నరసయ్య, శ్రీను,అరుణ్, మహేష్,అజిత్ రెడ్డి, సురేష్,ఎండీ సమీర్,హరి కృష్ణ,అభి, పాల ముకేష్, ఎండీ రఫీ, యుగేందర్, కనుకుల రాంబాబు, భాష,బధ్య, రామ్ రెడ్డి,కొల్లూరు శ్రీనివాస్, జాటోత్ నవీన్, కోతి కొమరయ్య,కొలిపాక వెంకన్న,పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

- అట్టహాసంగా ముగిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ,పోతరాజుల విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు
- ప్రత్యేక పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, వీడిసి చైర్మన్ ఆజాద్ చంద్రశేఖర్





దంతాలపల్లి,అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం పంతులు తండా గ్రామం (బీరిశెట్టిగూడెం)లో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, పోతరాజు స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు సోమవారం అట్టహాసంగా ముగిశాయి. ఆలయంలో వేద పండితులు మహా యాగశాలలో యాగం, పూర్ణాహుతి, వివిధ రకాల అభిషేకాలు ప్రత్యేక పూజలతో సంపూర్ణం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్,వీడిసి చైర్మన్, హైకోర్టు న్యాయవాది జెట్టి ఆజాద్ చంద్రశేఖర్,దాట్ల మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండి,సకల సుఖాలు కలగాలని రేణుక ఎల్లమ్మ పోతరాజు దేవతలను ప్రార్థించారు.గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో పాల్గొన్నారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్,నాయకులు పొన్నోటి బాలాజీ, గురుపాల్ రెడ్డి,కసిరెడ్డి నవీన్ రెడ్డి,పడిదం లింగన్న, ఎస్కే జానీ పాషా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్, నెమ్మది యాకయ్య,కమిటీ సభ్యులు బానోతు రామ్లాల్, ధరావత్ వెంకన్న,ధరావత్ స్వామి,బానోతు బద్రు, ధరావత్ కిస్టు,నాగన్న, కిషన్, వీరన్న,స్వామి సోములు, సంతోష్, శేఖర్, యాకూబ్, బాలాజీ,లచ్చు, రాములు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ స్థానిక సంస్థల అభ్యర్థుల ఎంపిక కోసం ఇంచార్జీ లు నియామకం

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గౌడ్



లింగాలఘనపురం అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండల కేంద్రంలోనీ గ్రామాల నుంచి అభ్యర్థుల ఎంపిక కోసం ఎంఎల్ఏ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం అన్నీ గ్రామాలలో నూతన ఇంచార్జీ లు, మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో కమిటీలు పర్యటించి జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్, ఆశావహుల నుంచి పేర్లు నమోదు చేస్తారు.

# దాట్ల ఎంపీటీసీ టికెట్ ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

- భారీ మెజారిటీతో గెలిపించి బహుమతిగా ఇస్తా..
- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్





దంతాలపల్లి,అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం దాట్ల గ్రామ ఎంపీటీసీ టికెట్ తన భార్య సంపేట లావణ్య కు ఇవ్వాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్ ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ని కోరారు. సోమవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తున్నానని,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆశీర్వదించి,ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇస్తే గ్రామంలో అందరిని కలుపుకొని ఏకగ్రీవం లేదా భారీ మెజారిటీతో గెలిపించి బహుమతిగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకయ్య,మిడతపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

## - మాజీ దేవస్థాన చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



కొడకండ్ల,అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్, మాజీ సర్పంచ్ ఉప్పల సోమయ్య ఇటీవల మృతి చెందగా, సోమవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి వారి ఇంటికివెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి, కుటుంబం ఎదుర్కొంటున్న బాధ పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి ధైర్యం నింపుతూ, తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.తరువాత కొడకండ్ల గ్రామానికి చెందిన రాపోలు సోమయ్య సతీమణి ఇటీవల మృతి చెందగా, ఎమ్మెల్యే యశస్విని రెడ్డిఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ధైర్యం చెప్పి, వారి దుఃఖ సమయంలో పార్టీ తరపున తన పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మానవతా దృక్పథాన్ని అభినందిస్తూ, తమ దుఃఖ సమయంలో వ్యక్తిగతంగా విచారించి పరామర్శించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

- సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీష్



కొడకండ్ల,అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలను పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపింది దీనిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రం గా ఖండిస్తుంది, పెంచిన ఆర్టీసీ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది, ఎన్నికల ముందు ఒక తీరు అధికారంలోకి వచ్చక మరో తీరుగా ప్రజావ్యతిరేక విధానాలను చేయడాన్ని వ్యతిరేకిస్తూన్నాము. ఈ కార్యక్రమంలో దేశగాని సతీష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ మండలం యూత్ అధ్యక్షులు కొడకండ్ల కార్యక్రమలో మాజీ సర్పంచ్ వల్లూరి సైధులు, బిఆర్ఎస్ నాయకులు తాళ్ల శోభన్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్థానిక పోరులో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి పిలుపు




కేసముద్రం,అక్టోబర్ 6: త్వరలో జరుగనున్న స్థానిక పోరులో ప్రజా సమస్యల పరిష్కార కోసం నిరంతరం పోరాడే సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ధర్మన్న భవన్ సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల అత్యవసర ఎన్నికల సమావేశం మంద శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి. విజయసారథి, బి. అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రాబోతున్న ఎంపీటీసీ,జడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలకు మండలంలోని కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు.ముఖ్యంగా ఎమ్మెల్యే,ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో సయోధ్యకుదురుచుకొని ముందుకు పోయామన్నారు వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ తో సయోధ్య కై చర్చలు జరుగుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఎన్నికలకు సన్నద్ధం కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ ఉద్యమం మానుకోట జిల్లా ఉద్యమం అనునిత్యం మానుకోట ప్రజా ఉద్యోగ కార్మిక రైతాంగ విద్యార్థుల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్నామని సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. మండలంలో నాలుగు ఎంపిటీసీ, నాలుగు సర్పంచ్, 50 వార్డు మెంబర్లు గా పోటీ చేస్తామన్నారు. నిత్యం ప్రజల కోసం ఉద్యమించే సిపిఐ అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మడత నారాయణ పూజారి రవి, కౌంటం ఉపేందర్, వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య,అందె గురువయ్య ,నల్ల మాస వీరస్వామి, కరుణాకర్, చొప్పరి వెంకటయ్య, గుండెల కొమరయ్య, దాసరి సాయిలు,భూక్య శ్రీను ,భూక్య దేవేందర్, జూకంటి రవి, రాజబోయిన శ్రీను, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సన్నద్ధం కావాలి

- బ్లాక్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ
- మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి



పాలకుర్తి అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): గత ప్రభుత్వంలో రెండు లక్షల రుణమాపీ చేస్తామని మాటలకే పరిమిత మయ్యారే తప్పరుణమాఫీ చేసిన దాకలాలు లేవని రెండు లక్షల రుణమాఫీ చేసింది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి లు అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కాంగ్రేస్ ఇంచార్జ్ హనుమండ్ల ఝూన్సీరాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పాలకుర్తి మండలం తొర్రూరు మరియు లక్ష్మీనారాయణ పురం ఎంపిటిసి పరిధిలో గ్రామాలైన శాతపురం, అయ్యాం గారిపల్లి,దుబ్బ తండా (ఎస్పీ) ఎంపీటిసి క్లస్టర్ పరిధిలో తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు బాలరాజు అధ్యక్షతన విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబల్ బెడ్రూమ్ ఇల్లు కట్టిస్తానని కెసిఆర్ మోసం చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తున్నామని తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇచ్చిన నాధుడు లేడని,ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులైన ప్రతి నిరుపేదకుటుంబానికి రేషన్ కార్డులు అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు అందుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ సుంధర్ రాంరెడ్డి,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గంగు కృష్ణ మూర్తి,కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎర్రబెల్లి రాఘవారావు, దేవస్థానం మాజీ చైర్మెన్ చిలువేరు కృష్ణ మూర్తి,ఏఎంసి వైస్ చైర్మెన్ అనుముల మల్లా రెడ్డి,పాలకుర్తి మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య,పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మెన్ వీరమనేని యాకాంతరావు,రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గణేష్ గౌడ్,తాజా మాజీ జెడ్పి కో-ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ మదార్,జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్,పార్టీ నాయకులు భూమా రంగయ్య, మూల వెంకటేశ్వర్లు గౌడ్,లోనే శ్రీనివాస్,ఏలూరి యాకన్నా,శాతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాశిరబోయిన కృష్ణ మూర్తి,శాతపురం మాజీ సర్పంచ్ పసులాది వెంకటేష్,అయ్యాంగారి పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ముస్కు మహేందర్, గ్రామాల కాంగ్రెస్ నాయకులు పసులాది అబ్బయ్య, పసులాది ఐలయ్య,సంగి రవి, చిలువేరు కోటి,సురేష్,శాతపురం సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోడేటి చిన్న యాదయ్య,శాతపురం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొందుగుల కొండన్న, ఏయంసీ డైరెక్టర్ పసులాది చిన్న యాకన్నా,పసులాది ప్రశాంత్,బొట్టు శ్రీధర్, పసులాది లక్ష్మయ్య,బీరెల్లి నర్సయ్య,కంజర్ల ప్రవీణ్,పసులాది సోమయ్య,కంజర్ల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి ఎంపీటీసీల దరఖాస్తుల స్వీకరణ

## - ఆశావాహులతో పార్టీ అభ్యర్థులు





బచ్చన్నపేట అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య ) బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ శాసనసభ్యులు డాక్టర్,పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జడ్పిటిసి, ఎంపీటీసీ మరియు సర్పంచుల దరఖాస్తు కోసం ఆశావాహులు అందరు పాల్గొనడం జరిగింది. జెడ్పిటిసి స్థానానికి 18 మంది దరఖాస్తు చేసుకోగా ఎంపీటీసీ స్థానాలకు 76 దరఖాస్తులు రాగా సర్పంచి స్థానాలకు 120 మంది దరఖాస్తులు మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్ర రెడ్డికి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పోడు రైతులు అటవీ శాఖ అధికారుల మధ్య వాగ్వాదం





ఏటూర్ నాగారం అక్టోబర్ 06 మేజర్ న్యూస్ మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో సోమవారం అటవీ శాఖ అధికారులు పోడు భూములలో తుమ్మ చెట్లు తీసుకొని వచ్చి నాటే ప్రయత్నం చేయడం తో స్థానిక పోడు భూముల రైతులు అటవీ శాఖ అధికారుల తీరుకు నిరసన వ్యక్తం చేస్తు జాతీయ ప్రధాన రహదారి పై బైటాయించి ఆందోళన చేపట్టారూ స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేయడం తో గొడవ సద్దుమణిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు



## - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. సోమవారం మండలంలోని ముత్తారం ఎంపీటీసీ క్లస్టర్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు శాపంగా మారిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల వలె పనిచేసి మెజార్టీ కోసం కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని, ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు సంక్షేమ ఫలాలు ఉన్నాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల ఎదుటి తో పాటు మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు.ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలి, ఎర్రబెల్లి దయన్న చేసిన అభివృద్ధిని చూపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,ముత్తారం,ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ మాచర్ల ఎల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతకింది ఉపేందర్, మండల నాయకులు వేన్నమనేని మురళీధర్ రావు,పార్టీ నాయకులు కూనూరు మధు పొడిశెట్టి సురేష్,గాదరి సోమేశ్వర్,గ్యార ఎల్లయ్య,భారత హేమలత ప్రభాకర్,కూనూర్ కుమార్ గ్యార అంజయ్య,గ్యార సిద్ధార్థ కర్ర భాస్కర్,భూక్య రవీందర్, గ్యార సాయికుమార్ గ్యార సుధీర్, గ్యార రవి , యాట యాదగిరి ,బిసు నారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

- ప్రజాపాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్ కు రాజీనామాలు
- పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం గౌరవం లభిస్తుంది
- పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



దేవరుప్పుల అక్టోబర్ 06 మేజర్ నుస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీకి చెందిన పలు బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలు సోమవారం పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం గౌరవం లభిస్తుందని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్నివిధాలా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజా పాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఎస్సీ ఎస్టీ బీసి మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేశ్ మహమ్మద్ గులాం రసూల్ విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న మండల నాయకులు బోనగిరి యాకస్వామి ఓడపల్లి రవీందర్ రెడ్డిరాజుల రమేశ్ తోటకూరి పాండుకృష్ణ దావెర అనిల్ దౌపాటి రవి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ఉప్పలయ్య ఓడపల్లి పుల్లయ్య మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్ నాయకులు రెడ్డిరాజుల రమేష్ జక్కుల గంగరాజు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ పారిపెల్లి శ్రీనివాస్ బుర్ర ప్రభాకర్ దుద్దుల సత్తయ్య దౌపాటి నర్సయ్య రేగటి సోమన్న సంగి కుమార్ తోటకూరి వెంకన్న ఉమేష్ అశోక్ సాత్విక్ నిఖిల్ రవి రాజు తదితరులు పాల్గొన్నారు.





# పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాలు

## - బారాస మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి

## - బారాస మండలం ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి





ఆత్మకూరు అక్టోబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్,హౌస్బుజురుగ్,తిరుమలగిరి,గూడెప్పాడ్, కొత్తగట్టు, మల్కపేట,గ్రామాల్లో మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు లేతాకుల సంజీవరెడ్డి,బొల్లోజు కుమారస్వామి సమన్వయ కమీటీ సభ్యులు దుంపలు బుచ్చిరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ కాంతాల కేశవరెడ్డి,బొళ్లబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వరరావులు బి అర్ ఎస్ పార్టీ స్థానిక సంస్థలలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఆయా గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి వారితో మాట్లాడి వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

# ఏకపక్ష నిర్ణయాలు కాకుండా సమిష్టి నిర్ణయాలు తీసుకోవాలి

## - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్



నెల్లికుదురుఅక్టోబర్ 6మేజర్ న్యూస్ (సూర్య) రానున్న స్థానిక ఎన్నికలలోపార్టీ మొదటి నుంచిపోరాడిన స్థానిక ఉద్యమకారులకు అవకాశం కల్పించడానికిఏకపక్ష నిర్ణయాలు కాకుండా సమిష్టి నిర్ణయాలు తీసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులుఉద్యమకారులు యాసంరమేష్,ఆకుల జగ్గయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకుల జగ్గయ్యతో కలిసి రమేష్ మాట్లాడుతూ ఇటీవల వెలువడినరిజర్వేషన్లలోభాగంగానెల్లికుదురు మండల కేంద్రానికి బీసీ రావడంతోతెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీకోసం మొదటి నుండ పోరాడినస్థానికఉద్యమకారులకు అవకాశం కల్పించాలనిఅన్నారు.ప్రస్తుత పరిస్థితులలోకాంగ్రెస్ పై ప్రజలకువచ్చిన వ్యతిరేకతనుదృష్టిలో పెట్టుకొని పార్టీకోసం పాటుపడినవారిని గుర్తించాలని అన్నారు. పార్టీగెలుపు కోసం మూడుసార్లు విజయం చేకూరడానికిగ్రామస్థాయిమండల స్థాయిలోఅత్యధిక మెజారిటీవచ్చేలా కృషి చేసినవారిని మరువకూడదు అని అన్నారు.అప్పటి టిఆర్ఎస్ ఇప్పటిబిఆర్ఎస్ గెలుపుకోసంకృషి చేస్తున్న ఉద్యమకారులవద్దడబ్బు లేకపోయినప్పటికీస్థానికజడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో విజయం సాధించేశక్తి ఉన్నాయని, వాటిని గుర్తించిటికెట్లు కేటాయించాలని అన్నారు. బారాస జిల్లా అధ్యక్షురాలు కవిత, మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమిష్టిగా చర్చలు జరుపినిర్ణయాలు తీసుకొనిఅర్హులైన ఉద్యమకారుని ఎంపిక చేసినట్లయితే ప్రతి ఒక్క కార్యకర్తవారి వెంట నిలబడి విజయాన్నిఅందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరగాని మల్లేశం,రావిరాల టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చారి,మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ సత్యనారాయణ, మండల యూత్ నాయకులు తుళ్ళ వివేక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తిని అజయ్ కుమార్,ఆకుల మల్లేశం,రేఖ నరేష్,గొల్లపల్లి నరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటి నూతన అధ్యక్షుడి ఎన్నిక



## - అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రసన్న కుమార్

కొడకండ్ల,అక్టోబర్ 6 మేజర్ న్యూస్(సూర్య) కొడకండ్ల మండల కేంద్రం లో గత ఐదు సంవత్సరాలనుండి బెస్ట్ (ఫ్రెండ్స్) సొసైటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు సంస్థ పాలకవర్గం నూతన కమిటీ ఎన్నికలు సోమవారం మండలం కేంద్రంలో నిర్వహించారు, సొసైటి అధ్యక్షుడు గా వ్యవస్థ స్థాపిక అధ్యక్షుడు ఐదో సారి ఏకగ్రీవంగా పెద్దపూడి ప్రసన్న కుమార్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమసంస్థ సేవా భావంతో ఎన్నో కార్యక్రమాలునిర్వహించడం జరుగుతుందనీ, ఎన్జీవో ప్రభుత్వం గుర్తింపు లబించిదనీ, ఈ సంస్థకు విరాళం ఇచ్చే దాతలకు 80జి, 12ఎ, టాక్స్ కు ప్రభుత్వం కు కట్టే పనులో మినాయింపు ఉంటుందనీ, నేటి వరకు మా సంస్థకు ఆర్థికం గా సహాయం చేయడం తోనే అనేక కార్యక్రమాలు విజయవంతం గా చేసామనీ అదేస్ఫూరితో ముందు కు వెల్లుతామనీ ఆయన ఆశా బావం వ్యక్తం చేసారు. గౌరవ అధ్యక్షుడు గా షేక్ అక్బర్ ప్రధాన, కార్యదర్శిగా చెరుకు సంధ్యారాణి, ఉపాధ్యక్షులుగా నర్మట మమతా, రాణి కోశాధికారిగా గుర్రం రమేష్, ఎరుకలి రాజు, కార్యాదర్శులు గా పసునూరి సురేష్, మార్గం శారధ, సహాయకార్యదర్శులు గా మైలపాక అంజి, వల్లూరి ఉపేందర్, గౌరవ సలహ దారులుగా కోంగ్రాతి నరేష్, మేడుధల అశోక్, మార్గం సౌజన్య, గుగులోత్ రాజేందర్, యెన్నం అంబదాస్, అదితరులు ఎన్నికైనరు.

# పార్టీ కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





పాలకుర్తి అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మారం శ్రీనివాస్ గారి తండ్రి ఇటీవల మృతి చెందగా సోమవారం పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి కుటుంబం ఎదుర్కొంటున్న వేదన పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం పాలకుర్తి మండలంలోని ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిన కుమార్ గారి సతీమణి బోయిన లలిత ఇటీవల మృతి చెందగా, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించి, వారి దుఃఖంలో తాను భాగస్వామినని తెలియజేశారు.ఆమె వెంట బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,గాదెపాక భాస్కర్, బొమ్మగాని భాస్కర్, కుసూరు కృష్ణమూర్తి, ఎండి సలీం, పెనుగొండ రమేష్, పస్నీరు వెంకన్న, గుండ్ల వెంకన్న, బొమ్మిశెట్టి ఎల్లేష్, బండి అయోధ్య, నెమరుగొమ్ముల శ్రీనివాస్, గొట్టిముక్కల సుధాకర్ రెడ్డి, వీరమనేని నరసింహారావు, సలేంద్ర సంపత్,పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు ఉన్నారు.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో ఈనెల 8న హుండీ లెక్కింపు

పాలకుర్తి అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 08న బుధవారం ఉదయం 10:30 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆలయంలోని కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

# రావిరాల గ్రామ వాసి కడారి సురేష్ కీ డాక్టరేట్





నెల్లికుదురు అక్టోబర్ 6 మేజర్ న్యూస్(సూర్య) జియో లాజికల్ స్టడీస్ లో తనకు డాక్టర్ లభించిందని కడారి సురేష్ తెలిపారు.సోమవారం మండలంలోనిరావిరాలగ్రామానికి చెందిన కడారి సురేష్ శరవాణిలో మాట్లాడుతూతన ప్రాథమిక విద్యను నెల్లికుదురు గ్రామం లో అభ్యసించినఅనంతరం ఉపాధ్యాయుల ప్రోత్సహంతో ఉన్నత విద్య ను ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరి ఒకవైపు విద్యను అభ్యసిస్తూనే మరోవైపు తెలంగాణ ఉద్యమంతో పాటువిద్యార్థి సమస్యలపై అసమాన పోరాటంచేసానని అన్నారు. 2025 లో జియోలజీ డిపార్ట్మెంట్ లో ప్రో. నర్సింగరావు పర్యవేక్షణలో "జియోలాజికల్ స్టడీస్ టూ ఇవాల్యుయేట్ ఐరన్ ఓర్ మినిరలైజేషన్ విత్ స్పెషల్ ఎంఫసిస్ ఆన్ మినరల్ ఎకనామిక్స్ ఇన్ బయ్యారం, ఖమ్మం డిస్ట్రిక్ట్, తెలంగాణ " అనే అంశం పైన పరిశోధనా పత్రం సమర్పించటం జరిగింది అని ఉస్మానియా యూనివర్సిటీ ఒక ప్రకటన లో తెలిపారనిఅన్నారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు, ప్రొఫెసర్ నర్సింగ్ రావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ అనంతరమకృష్ణ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, డిపార్ట్మెంట్ ప్రొఫెసర్స్ అభినందించడం జరిగిందని అన్నారు.

# ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## - కలెక్టర్ కోరిన ఏఎంసీ చైర్మన్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 06 మేజర్ న్యూస్): జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఈ సీజన్లో ఐకెపి సెంటర్లు రెండు (షామీర్ పేట మరియు చిటాకోడూర్ గ్రామాల)నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గారిని కోరిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్.శివరాజ్ మాట్లాడుతూ జనగామలో రైతులకు మేము నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి రైతుకు అండగా ఉంటున్నాము అని అన్నారు.అదేవిధంగా కొన్ని సందర్భాల్లో ఇంటర్నేషనల్ ఎక్స్పోర్ట్ ధరలు తక్కువ ఉన్నందున ప్రైవేటు వ్యాపారస్తులు రైతులకు తక్కువ ధరలో కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు .కావున రైతులకు ఇబ్బందులు రాకుండా ఈ ప్రజా ప్రభుత్వం లో రైతులకు మద్దతు ధర పొందాలని ఉద్దేశంతో తొందరలో రెండు ఐకెపి సెంటర్లు(కొనుగోలు కేంద్రాలు) నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే సానుకులంగా స్పందించి జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డు లో రెండు ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులకు చర్యలు చేపట్ట వలసింది గా ఆదేశించారు,కావున తొందర్లో రైతులకు మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ బెన్షీ లోమ్ ,డిఆర్డిఓ పీడీ వసంత, ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్,సూపర్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్





దంతాలపల్లి,అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ధర్మారపు వెంకన్న తల్లి ధర్మారపు లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మృతురాలు కుటుంబాన్ని ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పరామర్శించారు.లింగమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట గుగులోత్ భట్టు నాయక్,మండల నాయకులు కసిరెడ్డి నవీన్ రెడ్డి, గురుపాల్ రెడ్డి,పొన్నోటి బాలాజీ, నెమ్మది యాకయ్య,ఎల్లు శ్రీనివాస్ రెడ్డి,కొమ్ము వాసు, రవీందర్, సంపత్, నెహ్రూ, సురేష్ తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మనదే

- అభ్యర్థుల గెలుపుపై పాత కొత్తతరం నాయకులు సమన్వయంతో పని చేయాలి
- సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దేవరుప్పుల మండలంలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించుకునేలా పాత, కొత్తతరం నాయకులు సమన్వయంతో కలిసి పని చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మండల నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గెలిచే అవకాశం ఉన్న వారికే టికెట్ కేటాయింపులో ప్రాధాన్య మిస్తామని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను గెలిపించుకునే బాధ్యత మనపై ఉందని, కార్యకర్తల కృషివల్లే పార్టీ ఈరోజు బలంగా నిలబడిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే ఉత్సాహంతో, ఐక్యతలో శ్రమించాలని సూచించారు. పార్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు ఎస్సీ ఎస్టీ బీసి మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేశ్ మహమ్మద్ గులాం రసూల్ విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న మండల నాయకులు రామచంద్రు నాయక్ బోనగిరి యాకస్వామి ఓడపల్లి రవీందర్ రెడ్డిరాజుల రమేశ్ తోటకూరి పాండుకృష్ణ దావెర అనిల్ దౌపాటి రవి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ఉప్పలయ్య ఓడపల్లి పుల్లయ్య మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్ నాయకులు రెడ్డిరాజుల రమేష్ గుగులోతు రాజేందర్ జక్కుల గంగరాజు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ పారిపెల్లి శ్రీనివాస్ బుర్ర ప్రభాకర్ దుద్దుల సత్తయ్య దౌపాటి నర్సయ్య రేగటి సోమన్న నల్ల యాదగిరి లీనారెడ్డి కడారి అంజయ్య సంగి కుమార్ తోటకూరి వెంకన్న ఉమేష్ అశోక్ సాత్విక్ నిఖిల్ రవి రాజు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలు అధైర్యపడొద్దు

- పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





దేవరుప్పుల అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామానికి చెందిన చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరీదుల యాదయ్య సతీమణి పరీదుల అంజమ్మ ఇటీవల మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన మడికొండ లచ్చుమ్మ ఇటీవల మృతిచెందగా ఆ బాధిత కుటుంబాలను వేరువేరుగా సందర్శించి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా నిలుస్తూ భరోసానిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు అనుబంధ సంఘాల నాయకులు వెంకన్న గణేష్ నాగరాజు సజ్జన్ నాయక్ గులాం రసూల్ ధర్మారెడ్డి రామచంద్రు నాయక్ యాకస్వామి రమేష్ రవీందర్ పాండుకృష్ణ సురేష్ బాబు రవి ఉమేష్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ నాయకులు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై జర్నలిస్టులు చైతన్యం చేయాలి



- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్

నల్లబెల్లి, అక్టోబర్ 6, మేజర్ న్యూస్, సూర్య,: ప్రజా సమస్యలపై జర్నలిస్టులు చైతన్యం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని కేఎస్ఆర్ స్కూల్ లో టీడబ్ల్యూజేఎఫ్ నర్సంపేట నియోజకవర్గ స్థాయి సమావేశం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, కొమ్ము రాజు ల అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ హాజరై మాట్లాడుతూజర్నలిస్టులపై దాడులు జరుగకుండా రక్షణ కల్పించేందుకు గతంలో అటాక్స్ కమిటీ ఉండేదన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం అటాక్స్ కమిటీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు నియమ నిబంధనల మేరకు పని చేయాలని, ఏదైనా విషయం సోషల్ మీడియాలో వేగంగా ప్రచారం అయ్యే అవకాశం ఉన్నందున నిర్ధారించుకున్నకే వార్తలు రాయాలన్నారు. సమాజంలోని సమస్యలను అధ్యయనం చేసి వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులు నైతిక నియమాలు, సూత్రాలను పాటించాలని, సమాజంలో హుందా తనంగా ఉండాలని చెప్పారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను వృత్తి పరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలను నిర్వహించాలని, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నిరుపేద విద్యార్థులు చదువు కు దూరమవుతున్నారని, వారికి సహకరించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. 10ఏండ్లలో కెసిఆర్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని విమర్శించారు. ఒక్క సొసైటీ కి కుడా స్థలం ఇవ్వలేదని ఆరోపించారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసిని తీసుకురావాలని, గతంలో మంత్రులు, ప్రజాప్రతినిధులతో జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇచ్చారని చెప్పారు. జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేసి ప్రత్యేక పాలసి తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కార్డుల మంజూరులో ప్రభుత్వం జాప్యం చేస్తోందని, మళ్లీ డిసెంబర్ వరకు గడువు పొడగించిందన్నారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మచ్చిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం లో ప్రభుత్వం తోడ్పాటునందించాలని కోరారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఇటీవల వరంగల్ లో జరిగిన టీ డబ్ల్యూ జే ఎఫ్ మహాసభల్లో ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. అనంతరం నర్సంపేట నియోజకవర్గ అడ్ హక్ కమిటీ ని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా కుంటమల్ల అరవింద్, కో కన్వీనర్లుగా వల్లాజీ సురేష్, కల్లెపు ప్రణీత్, బాధావత్ రవి, భూక్య వెంకట్, దోనాల రమేష్, ఇంగోలి అశోక్ రావు, ఈదుల కృష్ణ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా నాయకులు జినుకల రజినికుమార్, కొండపర్తి చంద్రమోహన్, కల్లెపు వెంకటేశ్వర్లు, వివిధ మండలాల రిపోర్టర్ లు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం







ఆత్మకూరు అక్టోబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ ఆత్మకూరు 2005-06 సంవత్సరం లో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు,ఆర్థికంగా బాగాలేని పేద కుటుంబాలకు సాయం చేసి ఆదుకున్నారు.. గుడేపాడు కు చెందిన లావణ్య కుటుంబానికి 10000, రూపాయల ఆర్థిక సాయం, తమతో చదివి తమ నుండి దూరమైన, గుడెపాడుకు చెందిన బలబద్ర రాకేష్ యొక్క తల్లికి 5000 రూపాయలు, పసరుగొండకు చెందిన కోరే శ్రీశైలం యొక్క తల్లి కు 5000 రూపాయలు ఆర్థిక సాయం,మరియు ఆత్మకూరు కు చెందిన చిమ్మని స్వాతి కుటుంబానికి 5000 రూపాయలు, ఆత్మకూరు కు చెందిన ఆరోగ్యం బాగాలేనీ రాచమల్ల సురేష్ కు 5000 రూపాయలు ఆరోగ్య ఖర్చులకు గాను ఆర్థిక సహాయం అందించారు.. ఈ కార్యక్రమంలో2005-06 పూర్వ విద్యార్థులు వరుణ్ గౌడ్, దేవేందర్, వినయ్ కుమార్, జ్ఞానేశ్వర్, రామరాజు, నత్తి అనిత, లావణ్య, రమేష్ ,సురేష్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు... ఆర్థిక సహాయం పొందిన కుటుంబాలు ఈ కార్యక్రమానికి సహకరించిన పూర్వ విద్యార్థులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..

# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్



బచ్చన్నపేట అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): బచ్చన్నపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన స్థానిక ఎన్నికల గురించి మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్లలో ప్రతి గ్రామంలో నుండి బిజెపి అభ్యర్థులు పోటీలో ఉంటున్నారని తెలిపారు. అలాగే స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశాడు. నరేంద్ర మోడీ తీసుకొచ్చినటువంటి పథకాలను ప్రజలలో తీసుకెళ్లి విస్తృతం చేయాలని సూచించారు. నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం తీసుకువచ్చిన పథకాలే మా అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. అలాగే ముందు జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి పేర్లను నమోదు నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామం నుండి బిజెపి అభ్యర్థులు తప్పకుండా పోటీలో ఉంటారని గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప, శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి సంపత్, పిఏసిఎస్ఈ మాజీ వైస్ చైర్పర్సన్ సిద్ధులు, మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, జలంధర్, ఉపాధ్యక్షులు చక్రపాణి, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, నగేష్, పరంధాములు, సందీప్, సురేష్, రమేష్, రాజశేఖర్, మరియు గ్రామాల భూత అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి

- బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దాం
- బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి



దేవరప్పుల అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలో సోమవారం మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల అనుసారం గ్రామ పార్టీ అద్యక్షుడు బస్వ వెంకన్న అద్యక్షత క్లస్టర్ ఇంచార్జ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియా ఏ సందర్భంగా వెలువడిన బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమీష్టిగా కష్టపడి పని చేసి గెలిపించుకోవాలని బోగస్ హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి పనితీరును ప్రజలకు గుర్తు చేస్తూ బంగారు తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న ముఖ్యమంత్రికి గుణపాఠం చెప్పే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే అభ్యర్థులను గుర్తించి ఎంపీటీసీల ఎన్నికలో దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులు ప్రదర్శించి ఇంటింటికి పంపిణీ చేస్తూ ఓటు కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డులను చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం మండల పార్టీ అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు భుక్య జనార్దన్ ఆవుల వీరన్న బస్వ రమేష్ శ్రీను యాకుబ్ పాషా కొమురయ్య పెండ్ల రవి మంజ్య నాయక్ కురాకుల కుమార్ వీరాచారి రాజు మల్లయ్య ఆంజనేయులు భాషిపాక కొండయ్య సత్తయ్య యువజన నాయకులు ముఖ్య కార్యకర్తలు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో కుక్కల బెడద

- జంకుతున్న ప్రయాణికులు మహిళలు
- పట్టించుకోని అధికారులు





నడికుడ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కుక్కలు దండుగా రోడ్లపై సంచరిస్తూ ప్రయాణిస్తున్న మహిళలు ద్విచక్ర వాహన దారులు భయాందోళన చెందుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టులు సైతం పశువులు కుక్కలు లేకుండా చూడాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. రోడ్లపై పదుల సంఖ్యలో కుక్కలు సంచరించడం మహిళలు విద్యార్థులు రోడ్ల వెంబడి వెళ్లాలంటేనే భయంతో వెళ్లే పరిస్థితి కనిపిస్తుంది. గతంలో మండలంలోని పలు గ్రామాల్లో కుక్కలు కరవడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందారు. గ్రామాలలో పాలకవర్గా లు లేకపోవడం పంచాయతీ కార్యదర్శి తో పాటు మండల అధికారులకు గ్రామాల్లోని కుక్కలను ఇతర ప్రాంతాలకు తరలించాలని అధికారులను ప్రజలు కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కుక్కలు కలవడంతో ప్రజలు రేబిస్ వ్యాధి సోకడం ప్రభుత్వ ఆసుపత్రులలో అందుకు సంబంధించిన వ్యాక్సిన్ లేకపోవడం వేలకు వేలు ఖర్చు చేసి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందే పరిస్థితులు కనిపిస్తున్నాయని పలువురు ప్రజలు ఆందోళన చెందుతున్నారు.. రాబోవు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సైతం ఇతర ప్రాంతాలకు తరలించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో పదుల సంఖ్యలో రోడ్లపై తిరుగుతున్న కుక్కల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సోదరుడి మృతి





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి అక్టోబర్ 06 మేజర్ న్యూస్): జనగామ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కి సోదర వియోగం (అన్నయ్య) తోబుట్టు ముత్తిరెడ్డి కృష్ణారెడ్డి 84 వయోభారంతో సోమవారం సాయంత్రం హైదరాబాదులోని మల్లాపూర్ నోమ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న తన సొంత నివాసంలో మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్వగ్రామమైన వర్ధన్నపేట నియోజకవర్గంలోని పున్నేరులో వ్యవసాయమే వృత్తిగా కొనసాగించారు. గడిచిన కొన్ని ఏళ్లుగా సోదరుడు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ప్రోత్సాహంతో హైదరాబాదులో స్థిరపడ్డారు. మంగళవారం ఉదయం 11 గంటలకు మల్లాపూర్ లో అంత్యక్రియలు జరుగుతాయి. ఆయన మృతి పట్ల ముత్తిరెడ్డి తో పాటు బంధువులు, స్నేహితులు, రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# మండలానికి మీరు బాకీ ఉన్న విషయాన్ని మరిచారా సారూ

- కొత్త నాటకానికి తెరలేపిన బిఆర్ఎస్ పార్టీ
- మీ పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయలేదా
- ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తుంటే విమర్శలా
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి



శాయంపేట, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య : మీరు అధికారంలో ఉన్నప్పుడు మండలానికి ఇచ్చిన హామీలను, శిలాఫలకాలు వేసి వదిలి వేశారని, మండలాన్ని అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి మండల ప్రజలకు బాకీ ఉన్న విషయాన్ని మరిచారాఅని బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రశ్నించారు. బాకీ కార్డుల పేరుతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త నాటకానికి తెరలేపారని, మండల కేంద్రంలో ఆదివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరామణా రెడ్డి బాధికారుల పంపిణీ చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి సోమవారం పార్టీ మండల నాయకులతో కలిసి అంబేద్కర్ సెంటర్ నుండి పిఎసిఎస్ భవన నిర్మాణం కోసం గత బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి భూమి పూజ చేసిన శిలాఫలకం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం పిఎసిఎస్ భవని నిర్మాణం కోసం వేసిన పలక ముందు పిండ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల ముందు ఇచ్చే హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయాలనే ఉద్దేశంతో హామీలు ఇస్తారని ఇస్తారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అవినీతికి పాల్పడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్న క్రమంలో పాలనలో కనీసం రెండేళ్లు కూడా పూర్తికాకుండానే తమ ఉనికి కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 22 నెలల కాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, 200 యూనిట్ల కరెంటు వాడకంపై ఉచిత బిల్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ కనెక్షన్,సుమారుగా 60 వేల ఉద్యోగ కల్పన, రేషన్ కార్డుల పంపిణీ హామీలు అమలు అవుతున్నాయని, మేనిఫెస్టోలో లేని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకం సైతం అమలు చేసిన ఘనత రేవంత్ సర్కార్దని అన్నారు, ఇట్టి పథకాలను బీఆర్ఎస్ నాయకులకు కూడా లబ్ధి చేకూరుతుందని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ బాకీలు:

పదేళ్లు అధికారంలో ఉండి ఇంటికొక ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ లు, కేజీ టు పీజీ విద్య, పోడు భూముల పట్టాలు, అమరుల కుటుంబాలకు ఉద్యోగం, ముస్లిం లకు రిజర్వేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఇచ్చారని.అవన్నీ అమలు చేశారో లేదో అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి చెప్పాలని నిలదీశారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకరమణరెడ్డి గారి బాకి:

శాయంపేట మండలానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఎంతో బాకి పడ్డారని. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో గెలిచి, వారి సతీమణికి పదవితెచ్చుకున్నారే తప్ప అభివృద్ధి చేసిన పాపాన పోలేదని తెలిపారు . పిఎసిఎస్ భవనానికి శిలాఫలకం వేసి నిధులున్నా కట్టించలేని అసమర్థులని. మండల కేంద్రంలోని పిఎసిఎస్ లో మాజీ పాలకవర్గ సభ్యులు అయిన గండ్ర వెంకట రమణారెడ్డి అనుచరులు 15 లక్షల రూపాయల అవినీతికి పాల్పడి సొసైటీకి బాకీ పడితే అవి రికవరీ చేయించలేని అసమర్థ నాయకులు గండ్ర వెంకట రమణారెడ్డి అని ఎద్దేవా చేశారు. అవినీతి చేసి దోచుకున్న 15 లక్షల రూపాయలను మాజీ ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రికవరీ చేయించి కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోయిన వారికి 15 రోజుల్లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ప్రొసీడింగ్స్ తెచ్చి కట్టిస్తామని కట్టించకుండా ఇల్లు కోల్పోయిన అబాగ్యులను మోసం చేయలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తున్న మాజీ ఎమ్మెల్యే ముందుగా మీరు మండల ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, ప్రజా ప్రతినిధులు బాసని చంద్రప్రకాష్,అబ్బు ప్రకాష్ రెడ్డి, చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, వడ్డేపల్లి శ్రీనివాస్,నిమ్మల రమేష్, చింతల రవిపాల్,బాసని మార్కండేయ,సాదు నాగరాజు, మారేపల్లి వరదరాజు,రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ కు మతిమరుపు ఎక్కువ



కాజీపేట అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అర్హులైన పేద ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఫెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించడం లేబర్ కార్డు దారులకు ఉచితంగా హెల్త్ చెకప్ చేసి కార్డులను అందించడం నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం లాంటి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నీ చూసి ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మోసం చేస్తున్నారని. తెలంగాణ సాధించుకున్న తర్వాత పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్న గులాబీ పార్టీ పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రామారావు ఈ మధ్యకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల బాకీ కార్డు అని ముందుకు వస్తున్నాడు.... గతంలో వారి తండ్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, ఆ మంత్రి వర్గంలో ఈయన మంత్రిగా ఉండి ఇచ్చిన వాగ్దానాల బాకీ కార్డును మరిచిపోయినట్లు ఉన్నది అవి ఒకసారి గుర్తు చేద్దాము... ఒకసారి చెప్తే 100 సార్లు చెప్పినట్టు కెసిఆర్ మాట ఇస్తే మాట మీద నిలబడతాను లేదంటే నాలుకనొత్తగా కోసుకుంటాను అని సభలో అన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అని ప్రకటించినరు మరి ఆ విద్య అటకెక్కినదా.. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని అన్నారు నిరుద్యోగ భృతి కాదు కదా కనీసం అభివృద్ధికి కూడా నోచుకోలేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అని వాగ్దానం చేశారు.. దళిత బంధు ప్రకటించి అది సజావుగా నెరవేర్చలేదు.. సంవత్సరానికి రెండు లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ఇవ్వలేదు.. తెలంగాణ వచ్చినాక ఇంటికొక ఉద్యోగం అని చెప్పినారు కనీసానికి ఉద్యోగం కాదు కదా స్వయం ఉపాధి కొరకు కూడా సహాయం చేయలేదు.. ఇలా చెప్పుకుంటూ పోతే 100 వాగ్దానాలు 100 తప్పులు చేస్తూ పోయినారు తెలంగాణ ప్రజలు విసికి వేసారి పోయి మీ వాగ్దానాలను మీ అబద్ధాలను భరించలేక ఇందిరమ్మ రాజ్యం కావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారు... అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోవడమే కాకుండా పార్లమెంట్ ఎన్నికలలో గుండు సున్నా వచ్చిన మీలో మార్పు రాలేదు అహంకారం తగ్గలేదు. ఇకనైనా మారీ అబద్ధాలు చెప్పడం మానుకొని ప్రజలకు ఉపయోగపడే సూచనలు సలహాలు ఇస్తూ ప్రజాభిమానాలు పొందడం నేర్చుకోండి... స్థానిక సంస్థలలో ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారు. పేద ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టింది, ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు సన్న బియ్యం, రేషన్ కార్డులు ఇవ్వడం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు రుణమాఫీ, సన్నాళ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం, నిరుద్యోగ రూపుమాపడానికి ఉద్యోగాలు ఇవ్వడం, గత పది సంవత్సరాల్లో మీరు పెట్టని డీఎస్సీ ని పెట్టి టీచర్ ఉద్యోగాలు ఇవ్వడం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు ప్రజా పాలల్లో ప్రజలకు అందే విధంగా చూస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మీరు ఎన్ని కుయుక్తులు పండిన చల్లని రూపాయి లాగా మిగిలిపోతారు అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరి మనోహర్ అన్నారు.

# మాజీ బిఆర్ఎస్ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక

నడి కూడ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : నడికూడ లో బిఆర్ ఎస్ పార్టీ కి భారీ షాక్ తగిలింది, ఆ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ తాజా ఎంపీటీసీ అప్పం చేరాలు మాజీ సర్పంచ్ లక్ష్మి- చేరాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి డాక్టర్.మలహాల్ రావు, నడికూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్ల నవీన్ ఆధ్వర్యంలో లో నడికూలో చేరికల ప్రవాహం మొదలైంది..సోమవారం హనుమకొండ లోని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసం లో నూతనంగా చేరుతున్న వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించిన పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల కు ఆకాశ్నితులై కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు వివరణ ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొత్త పాత తేడా లేకుండా పార్టీ కి సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరిని కాపాడుకుంటాం అని ఎమ్మెల్యే అన్నారు..స్థానిక ఎన్నికల్లో బీజేపీ,బిఆర్ ఎస్ పార్టీ లకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా పాలనందిస్తున్న కాంగ్రెస్ పార్టీలో మీరందరూ చేరడం సంతోషదాయకమని మీ అందరికీ కూడా ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే గారు అన్నారు. మొదటి సారిగా పార్టీ కి సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ లో చేరిన మరో ముగ్గురు... బిలకంటి దేవేందర్ రావు, బిలకంటి లక్ష్మి,బిలకంటి ప్రితమ్.లి ఈ కార్యక్రమం లో టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని,మండల సమన్వయ కమిటీ సభ్యులు మరియు మాజీ సర్పంచ్ పర్నెం తిరుపతి రెడ్డి,నడికూడ మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం,గ్రామ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు యువ నాయకులు రావుల సురేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాడి వివేక్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జిల కుమారస్వామి,ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షులు గడల రమేష్,రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి నీరాటి రాములు,సీనియర్ నాయకులు దుప్పటి సదానందం తదితరులు పాల్గొన్నారు.



# ఓయూ యూనివర్సిటీ నుండి తాళ్ల అజయ్ కి డాక్టరేట్



చెన్నారావుపేట అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం నుండి చెన్నారావుపేట(రాజీవ్ నగర్ కాలనీ) గ్రామానికి కి చెందిన తాళ్ల అజయ్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. మాజీ చరిత్ర విభాగాధిపతి,మాజీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, సోషల్ సైన్స్ డీన్, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఆర్కియాలజీ మ్యూజియం%డ% హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ అయిన రిటైర్డ్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి పర్యవేక్షణలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర (1956 - 2014) అనే అంశంపై పరిశోధన కొనసాగింది. పరిశోధన లో భాగంగా జాతీయ ఫెలోషిప్ ఐ సి ఎస్ ఎస్ ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) కి ఎంపికై డాక్టోరల్ ఫెలో గా పరిశోధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించారు, చెన్నారావుపేట రాజీవ్ నగర్ కాలనీకి చెందిన తాళ్ల యాకయ్య, కరుణశ్రీ దంపతుల కుమారుడైన అజయ్ పాఠశాల విద్య 10 వ తరగతి చెన్నారావుపేట జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల లో, ఇంటర్మీడియట్ మహేశ్వర (ఎం.ఆర్), డిగ్రీ ఆచార్య కళాశాలలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ పీ.జీ కాలేజీలో ఎం.ఎ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ లో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు.మొదటి నుండి సామాజిక శాస్త్రాల విద్య అధ్యయనంతో పాటు చదువుకున్న జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలనే లక్ష్యంతో సామాజిక సమస్యల పరిష్కారంగా సామాజిక,రాజకీయ అంశాల పట్ల చురుగ్గా ఉంటూ అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్)నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.గ్రామంలో భీమ్ సేన యూత్ ఏర్పాటుచేసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేశారు, దళిత శక్తి ప్రోగ్రాం (డి.ఎస్.పి) మండల అధ్యక్షుడిగా,విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ గా పనిచేశాడు.ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్ టి ఎస్ ఏ) ను ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ అమలు ఉద్యమం,ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బంధు,మిత్రులు, గ్రామస్థులు పలువురు అభినందనలు తెలిపారు.



## గౌడ సంఘం అధ్యక్షునిగా కొండపాక రవి



కమలాపూర్ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామ గౌడ సంఘం సమావేశం సోమవారం గౌడ సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొండపాక రవి, ఉపాధ్యక్షులుగా బయగాని సురేందర్, ప్రధాన కార్యదర్శిగా పిల్లల శ్రీనివాస్, క్యాషియర్ గా నర్మేట శ్రీనివాస్, డైరెక్టర్ లుగా పిల్లల కరుణాకర్, జక్కు సదయ్య, బండి దేవేందర్, పిల్లల రాజు, నేరెళ్ల శ్రీనివాస్, పిల్లల రాజు ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ కులస్తుల ప్రతి కష్టసుఖాల్లో తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు.

## బిజెపిలో చేరికలు



తరిగొప్పుల అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బోత్తలలపర్రే గ్రామం నుండి యువకులు భారతీయ జనతా పార్టీ లో చేరారు, చేరికలను ఉద్దేశించి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మన ప్రధాని గౌరవ శ్రీ నరేంద్రమోడీ సాహసోపేత నిర్ణయాలు అభివృద్ధి పనులు దేశం పట్ల నిబద్ధతకు ఆకర్షితులై సోమవారం రోజున పెద్ద సంఖ్యలో యువత చేరారన్నారు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించుకోవాలని అన్నారు చేరిన వారిలో మూడావత్ రాజకుమార్, మాలోత్ రాజు ,మూడవత్ వెంకన్న, ముడికే వీరస్వామి, భూక్య రాజు ,భూక్య బిచ్చు ,భూక్యరామస్వామి, ముండావర్ వీరన్న, ముండావర్ రాజన్న, ముండావర్ కుమార్, మౌర్య సంపత్ ,కార్యక్రమంలో బొత్తల పర్రె బూత్ అధ్యక్షులు నో నునుగోప్పుల మహేష్ యాదవ్ ,జిల్లా కిసాన్ మోర్చా జిల్లాఉపాధ్యక్షులు రాం నరసింహారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కొనిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



లింగాలఘనపురం అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండల కేంద్రం సిరిపురం గ్రామం లో మాజీ కారోబార్ భార్య స్వర్గీయులు అయినా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు వారి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందనేత. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి వీరన్న, దుబ్బాల భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బసవగాని బాల మల్లేష్,సీనియర్ నాయకులు బర్ల యాదగిరి, బసవగాని విట్టల్, మోటకూర్ మల్లేష్, బందెల నరసింహులు, బొమ్మల నాగుల్, ముమ్మాడి యాకూబ్ చారి,చీటకూరు ప్రేమ్ కుమార్, యూత్ నాయకులు దయ ఉపేందర్,బిఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ చౌదర్పల్లి శేఖర్ ఆర్థిక సాయం 5000 చేయడం జరిగింది.

## మోడల్ స్కూల్ లో ఔట్సోర్సింగ్ జీతాలు లేక ఇబ్బందులు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 06 మేజర్ న్యూస్): తెలంగాణ మోడల్ స్కూల్ లో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ సిబ్బంది ఫిజికల్ డైరెక్టర్ కంప్యూటర్ ఆపరేటర్ ఆఫీస్ సబార్డినేట్ నైట్ వాచ్మెన్ జనగాం జిల్లాలో 8 మోడల్ స్కూల్ లో 32 మంది పనిచేస్తున్నారు.గత నాలుగు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నా కనీసం దసరాకు పిల్లలకు బట్టలు కొనియలేని దీన పరిస్థితిలో ఉన్నారు. పిల్లల హాస్పిటల్ ఖర్చులకు స్కూల్ ఫీజు ఖర్చులకి ఇంట్లో రోజు గడవడం ఇబ్బందికరంగా ఉంది కనీసం స్కూల్ లోకి వెళ్లడానికి బస్సు ఛార్జిలు లేని పరిస్థితిలో ఉన్నాం అని వాపోతున్నారు. ఎన్నోసార్లు పై అధికారులు కూడా కలిసాము ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని,మా నాలుగు నెలల పెండింగ్ జీతాలను ఇప్పించగలరని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనగాం జిల్లా మోడల్ స్కూల్ అధ్యక్షుడు జనార్ధన్ ఉపాధ్యక్షులు గణేష్ కోశాధికారి బాలు మరియు రాజేష్ మరియు వెంకటేష్ సుధాకర్ శ్రీనాథ్ శ్రీహరి కృష్ణవేణి భవాని సునీత నగేష తదితరులు పాల్గొన్నారు

## అమరవీరుల ఆశయాల సాధనే వారికిచ్చే ఘన నివాళి

### - యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న..





చెన్నారావుపేట అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: అమరజీవీరుల త్యాగాలను ఆదర్శలను పునికి పుచ్చుకొని ఆశయాలను సాధించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని ఐక్య ప్రజానాట్యమండలి (యుపిఎన్ఎం) రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న అన్నారు.సోమవారం అమరజీవి కామ్రేడ్ పొనుగోటి చంద్రమౌళి సంతాప సభ స్థానిక పాపయ్యపేట గ్రామంలో మండల కన్వీనర్ జన్ను రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కన్నం వెంకన్న మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న దోపిడిని వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపన కోసం ఎర్ర జెండా పట్టుకొని శ్రమజీవులకు అండగా నిరంతరం పరితపిస్తూ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చూపిన బాటలో ముందుకు సాగిన అమరవీరుడు కామ్రేడ్ పొనుగోటి చంద్రమౌళి ధన్యజీవుడని. అనేక నిర్బంధాలను కేసులను దెబ్బలను తట్టుకొని కుటుంబం కంటే పార్టీయే ఊపిరిగా సర్వం త్యాగం చేసిన గొప్ప యోధుడని అలాంటి అమరవీరుడి ఆశయ సాధన కోసం కార్యకర్త కృషి చేయాలని నీతిగా నిజాయితీగా వర్గ సామాజిక ఉద్యమాలను నిర్మించాలని తద్వారా పార్టీ నిర్మాణాన్ని విస్తరించేందుకు ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాజుల వెంకటయ్య, సొల్లేటి సీతారాములు,అల్లి సాబ్,ఎండి గోరెమియా, మొర్రి శీను, పెరమాండ్ల ఎల్ల గౌడ్,అబ్బ దాసి అశోక్,బుడిగె నాగయ్య లతోపాటు అమరజీవి చంద్రమౌళి కుమారుడు కూతుర్లు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం కేసీఆర్ కి కానుక గా ఇద్దాం

- నాకోసం కష్టపడ్డారు ఇప్పుడు మీకోసం కష్టపడతా
- కాంగ్రెస్ బాకి కార్డు తో ప్రజల్లోకి వెళ్ళాలి
- కమలాపూర్ గడ్డ బిఆర్ఎస్ అడ్డా
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



కమలాపూర్ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : శాసనసభ ఎన్నికల సమయం లో తన కోసం కష్టపడి గెలిపించిన కార్యకర్తలు, నాయకులకు ఇప్పుడు తాను అండగా నిలబడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని గెలిపించేందుకు కష్టపడతానని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం కమలాపూర్ పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలతో ఘనస్వాగతం పలికారు. పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన విధానాలపై కార్యకర్తలతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ వందల కోట్లు వెచ్చించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్కదాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డు చూపిస్తూ



ప్రజల వద్దకు వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రైతులు యూరియా కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే యూరియా అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో నిలబెట్టడానికి అభ్యర్థులే కరువయ్యారని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో వర్గ రాజకీయాలు తార స్థాయి కి ముదిరిపోయాయని బీఆర్ఎస్ పార్టీ లో మాత్రం ఒక్కటే వర్గం అది కేసీఆర్ వర్గం మాత్రమేనని స్పష్టం చేశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం మీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉప్పల్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పూర్తిచేసినా మధ్యలో కేంద్ర ప్రభుత్వం పనులు నిలిపివేసిందని విమర్శించారు. ప్రస్తుత రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 9 నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రజలతో మమేకమైన వారికి మాత్రమే టికెట్లు ఇస్తామని టికెట్ రాలేదని పార్టీ క్రమశిక్షణ ను ఉల్లంఘించి వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వారికోసం పని చేయాలని కోరారు. ఎమ్మెల్యే గా యువకుడు ఉన్నప్పుడు కమలాపూర్ మండలంలో 3 ఎంపిటిసి సీట్లు యువకులకు ఇవ్వాలని పార్టీ పదవుల కోసం ఏనాడు చేయి చాపలేదని ఎమ్మెల్యే ఎన్నికల్లో నిస్వార్థంగా పని చేసిన యువకులను గుర్తించి అవకాశం ఇవ్వాలని యువ నాయకులు దుర్వేష్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా అన్ని పరిశీలించి సాధ్యం అయిన చోట యువకులకు అవకాశం ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబి డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్,సింగిల్ విండో చైర్మన్ సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్ర సేనా రెడ్డి, మాజీ జడ్పీటీసీ నవీన్ కుమార్,మాజీ ఎంపీపీ లక్ష్మణ్ రావు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రావు, సమన్వయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారత దేశ ప్రజల ఐక్యతే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

### - కనువిందు చేసిన కరసేవకుల పద సంచాలన్





నల్లబెల్లి, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య , భారతదేశంలోని ప్రజల ఐక్యతే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ ఖండ సంఘ చాలక్ , కార్యవాహలు మార్త మార్కండేయ, గోనెల నరహరి లు అన్నారు. సోమవారం నల్లబెల్లిలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలో వాడ వాడల తిరుగుతూ స్వయం సేవకులు పద సంచలన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందన్నారు. ఆనాడు 1925 దసరా రోజున డాక్టర్ హెడ్గేవర్ దేశంలో ఐక్యత కోసం వ్యక్తి నిర్మాణం కోసం స్థాపించబడిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రపంచంలోనే ఒక సేవ అని అన్నారు. హిందువుగా గర్వించు అని ఆనాడు స్వామి వివేకానంద మన దేశాన్ని ఉద్దేశించి మాట్లాడారని ఇప్పటి వరకు దేశం ఐకమత్యంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కర సేవకులు పాల్గొన్నారు.

## నిషేధిత 22 లీటర్ల నాటు సారా స్వాధీనం

శాయంపేట, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని సూర్య నాయక్ తండలో నిషేధిత నాటు సారా ( గుడుంబా) అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంతో ఎస్సై జక్కుల పరమేశ్వర్ తల సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించగా సూర్య నాయక్ తండాలోని ఆజ్మీరా రాజు తన ఇంటి వద్ద కు చేరుకొని తనిఖీ చేయగా ఆజ్మీర రాజు గుడుంబాముతో కనిపించాడు. వెంటనే సాక్షుల సమక్షంలో పంచనామాలు నిర్వహించి 22 లీటర్ల నాటు సారా ( గుడుంబా)ను స్వాధీనం చేసుకొని రాజులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామాలలో గుడుంబా అమ్మిన, తయారుచేసిన కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలకు తయారీదారులను ఎస్సై పరమేశ్వర్ హెచ్చరించారు.

## ట్రాన్స్ఫార్మర్ తొలగించండి మహాప్రభూ



లింగాలఘనపూర్ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండలం వడిచర్ల గ్రామంలో గ్రామ నివాసి గండి వెంకటయ్య తండ్రి పోషయ్య ఇంటి వద్ద ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్ పట్టించుకోని లింగాలఘనపురం మండలం విద్యుత్ శాఖ ఏఈ శంకరయ్య సమాచార నిమిత్తం బాధితుడు ఎన్ని సార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదు కనీసం పై అధికారులు చెప్పినా ఏఈ కూడా పట్టించుకోవడం లేదు. స్తంభానికి అమర్చినటువంటి ట్రాన్స్ఫార్మర్ వల్ల నా కుటుంబానికి ప్రమాదం జరుగుతుందని సంబంధిత అధికారులకు మర్యాదపూర్వకంగా విన్నవించిన పట్టించుకోవడం లేదు దాదాపు రెండు సంవత్సరాల నుండి సమస్యపై ఎవరికి చెప్పినా పరిష్కారం అవ్వడం లేదు కావున ప్రమాదకంగా మారిన ట్రాన్స్ఫార్మర్ ని వేరేచోట అమర్చాలని సంబంధిత అధికారులు పరిష్కారం చూపాలని బాధితుడు పై అధికారులను మొరపెట్టుకున్నాడు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

మరిపెడ,అక్టోబర్6, మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మున్సిపల్ కేంద్రంలో రామా విలాస్ పూల బజార్ కు చెందిన మహమూద్ ఇటీవల రాజస్థాన్ రాష్ట్రానికి జమాత్ కు వెళ్లి గుండె పోటుతో మరణించారు. అక్కడే వారికి అంతక్రియలు నిర్వహించిన కుటుంబ సభ్యులు,ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మృతుని కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో, మృతుని కుమారుడు ముక్తార్ తో మాట్లాడారు. మృతికి కారణాలు తెలుసుకొని, ఓదార్చారు.బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘు వీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మైనార్టీ నాయకులు అఫ్జల్,యాకుబ్ పాషా,భాషిత్ ఖాన్, తదితరులు ఉన్నారు.



# రిజర్వేషన్ ఏదైనా అభ్యర్థి ఎవరైనా

# బీఆర్ఎస్ గెలుపే ప్రధాన లక్ష్యం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం
- ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది
- 6 గ్యారెంటీలపై కాంగ్రెస్‌ను నిలదీద్దాం
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి ఎంపీటీసీ క్లస్టర్ పరిధి ఇన్చార్జి కొత్త జలంధర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అలవికాని హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చి 22 నెలలు దాటినా ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేదని మండిపడ్డారు. చేతకాని కాంగ్రెస్ పాలనలో ప్రజా సంక్షేమంతో పాటు పాలన కూడా కుంటుపడిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కొత్త డ్రామాను ప్రభుత్వం మొదలెట్టిందన్నారు. ఎన్నికలను ఆలస్యం చేయాలనే ఆలోచనతోనే బీసీలకు రిజర్వేషన్ అనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ నెల 8న కోర్టు తీర్పుతో స్థానిక ఎన్నికల నిర్వహణపై ఒక క్లారిటీ వస్తుందన్నారు. అప్పటివరకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఆయా గ్రామాలవారీగా ఎంపిక చేసుకొని ఎన్నికల్లో



తలపడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ ఏదైనా, అభ్యర్థి ఎవరైనా బీఆర్ఎస్ గెలుపే ప్రధాన లక్ష్యంగా మనందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన అమలుకు నోచుకోలేని 6 గ్యారెంటీలను బ్రహ్మాస్త్రముగా ఉపయోగించి.. వాటిని క్షేత్రస్థాయిలో పెద్దఎత్తున ప్రచారం చేస్తే బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల రమేష్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ ఇప్ప పృథ్విరెడ్డి కూతాటి నరసింహులు మైధం జోగేశ్ జోగు సోనరసయ్య సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సింగరాజుపల్లి ప్లాస్టర్ పరిధి గ్రామాలైన దారావతండా, బంజర గ్రామాల పార్టీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ గౌడ్, దేవా నాయక్ గద్దం ఎల్లయ్య మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ గోపాల దాస్ మల్లేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి మేడరాజు, గేమా నాయక్, బానోతురాగ్య, కెలోత్ ప్రవీణ్, అన్నారపు స్వరూప యాదగిరి, కత్తుల సోమిరెడ్డి, కొండ చిన్న బుచ్చిరెడ్డి, బంజర శేఖర్, మాజీ సర్పంచులు రచ్చ ఎల్లప్ప, కొమ్మురాములు వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కృష్ణ, సీనియర్ నాయకులు మేకపోతుల రవీందర్, నోముల వీరన్న, దాస గాని బిక్షపతి, వడ్లకొండ పద్మయ్య గౌడ్,జోగు మహేందర్, నోముల సతీష్, రాపాక రోషాలు తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

హనుమకొండ టౌన్, అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య, హనుమకొండ జిల్లా గోపాల్పూర్ అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి అధ్యక్షులుగా నల్లూరి మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా జాటోత్ రతన్ సింగ్, కోశాధికారిగా ఉప్పల తిరుపతి రెడ్డి లు ఎన్నికయ్యారు. అరుణోదయ కాలనీ వెల్ఫేర్ సొసైటీ పలు కాలనీలకు ఆదర్శంగా నిలుస్తుందని అరుణోదయ కాలనీ వెల్ఫేర్ సొసైటీ మాజీ అధ్యక్షులు బొట్ల ఆంజనేయులు అన్నారు. అరుణోదయ కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య



సమావేశంలో వారు మాట్లాడుతూ కాలనీలోని పలు సమస్యలు దశలవారీగా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. పలు ఖాళీలకు సిసి రోడ్లు డ్రైనేజ్ అదేవిధంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు లో కాలనీ ముందంజలో ఉందని పేర్కొన్నారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా డాక్టర్ ముంజం శ్రీనివాస్, ఆచార్య ప్రద్యుమ్న వ్యవహరించారు .పాత కమిటీలో కీలకంగా వ్యవహరించిన అధ్యక్షులు బొట్ల ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శి ఇనుగాల సుదర్శన్ , కోశాధికారి వి తిరుపతి రెడ్డి, గౌరవ అధ్యక్షులు పోరిక రాజారాం నాయక్, ఉపాధ్యక్షులు పంజాల ప్రతాప్, బత్తిని వెంకట రమణ గౌడ్, మాధవ రావు జవహర్ లాల్, కామిడి సతీష్ రెడ్డి, కార్తీక్ ,ఫరూక్ ,రాజా రెడ్డి ,శ్రీపాల్ రెడ్డి సబ్బని శ్రీనివాస్, రమేష్, శివ కుమార్, అనిల్ ,ఉపేందర్, కేశవ రెడ్డి నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# కిడ్నీ సంబంధిత వ్యాధితో వృద్ధుడు మృతి



కొడకండ్ల అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కొడకండ్ల మండలం చెరువు ముందు తండాలో ధరావత్ రేఖ్యా నాయక్ (65) వృద్ధుడు ఉరి వేసుకుని మృతి. చెందాడు. కిడ్నీ సమస్యతో కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రేఖ్యా నాయక్ . కిడ్నీ నొప్పి భరించలేక ఉరి వేసుకున్నట్టు స్థానికులు చెబుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రవి కుమార్ కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం




హనుమకొండ టౌన్, అక్టోబర్ 6 ,మేజర్ న్యూస్ సూర్య, హన్మకొండ మండలం లోని పలివేలుపుల ప్రాథమిక పాఠశాల లో హెడ్ మాస్టర్ గా పనిచేస్తున్న వెనిశెట్టి రవికుమార్ కు అరుదైన జాతీయ పురస్కారం లభించింది. అక్టోబర్ 5 న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్లోబల్ జ్ఞాన అకాడమీ దేశ వ్యాప్తంగా వివిధ అంశాల్లో ప్రతిభ కన బర్చిన 32 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందచేశారు. ఇందులో భాగంగా టాప్ -12 మంది ఉపాధ్యాయుల్లో రవికుమార్ 5 వ స్థానం పొంది జాతీయ స్థాయి ఉత్తమ ' సపోర్టివ్ అవార్డు కు ఎంపిక చేసారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, విలువలు పెంపొందించడం, ఏకో క్లబ్ ద్వారా మట్టి వినాయకులను తయారు చేపించడం , విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, మొక్కలు నాటడం గతం లో రాష్ట్రపతి పురస్కారం పొందడం, స్వచ్ఛంద సేవల్లో చురుకుగా పాల్గొని సహాయాన్ని అందిచడం మరియు ఇటీవల నిర్వహించిన విద్యా మేళా లో తెలుగు భాష కు సంబందించిన ప్రదర్శన కు మండల స్థాయి లో ప్రథమ బహు మతి రావడం, 2023 వ సంవత్సరం లో జాతీయ స్థాయి లో హన్మకొండ కేంద్రంగా కలాం ఎక్సెలెన్స్ అవార్డుల కార్యక్రమం నిర్వహించి నందుకు గాను ఈ అవార్డు కు ఎంపిక చేసినట్టు ఫౌండర్ రుక్సానా బేగం తెలిపారు. రవికుమార్ కి జాతీయ పురస్కారం రావడం అభినందనీయం అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మరెన్నో అవార్డులు సొంతం చేసుకుని మరింతగా ఎదగాలని సతీష్ రెడ్డి అన్నారు.

# బస్టాండును ప్రారంభించాలి



చిట్యాల, అక్టోబర్ 6 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంభించాలని ఏబీవీపీ ప్రాంత హాస్టల్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించి ఫధ సంవత్సరాలు అవుతున్న ప్రారంభానికి నోచు కోవడం లేదన్నారు. బస్టాండ్ అందుబాటులో ఉంటే మారుమూల విద్యార్థులకు, వ్యాపారస్తులకు, లాభం అభివృద్ధి జరుగుతుందన్నారు. వెంటనే ఎన్నికల కోడ్ నీ కారణం చూపకుండా బస్టాండ్ నీ ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ముప్పే అజయ్, శేషి వర్ధన్, సాయిచరణ్, కార్తీక్ తదుతరులు పాల్గొన్నారు.